RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక









ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 03, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 04 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..




- అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది.
- దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన 'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.

అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్



- వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది.
- శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.

వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది. శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం మిగతా 2లో

## 'నాపై కోపం ఉంటే నన్ను శిక్షించండి.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు'




- హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది.
- సిర్సపల్లి సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని గురువారం పరిశీలించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.
- తన ప్రాణం ఉన్నంత వరకు ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. సిర్సపల్లి సమీపంలో ప్రభుత్వం

## ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది

# మా సంకల్పం

### రాష్ట్రమంతటా మొదలైన గ్రామ సభలు
### కేరళలో ఖణఖీ మేనిఫెస్టో రిలీజ్..
### విజయన్‌కు సవాల్
### ఉచిత బస్సు ప్రయాణం, రూ.3000 పెన్షన్

- 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఇవాళ రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి.
- ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు.
- ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యిందని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మేం పాలకులం కాదు. సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని పునరుద్ఘాటించారు.
- ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.
- ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు.




'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఇవాళ రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యిందని, ఆర్థిక సవాళ్లను మిగతా 2లో


## కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి

# చిత్తశుద్ధితో కృషి చేస్తోంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయతీ నిధుల విడుదలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన..

రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు మిగతా 2లో

## వ్యాపారాలు చేసే మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు



- పలు రకాల వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతి మహిళ 'మహిళా సంఘాలలో' చేరాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.
- వ్యాపార రంగాల్లో రాణిస్తున్న మహిళలు తమ కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు.

పలు రకాల వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు వడ్డీ లేని మిగతా 2లో

## నిర్భయంగా ఓటేయండి..

# టీఎంసీని బంగాళాఖాతంలో కలపండి

### 2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు: అమిత్ షా

- పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.
- బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజధాని కోల్‌కతాలో బీజేపీ గురువారం నిర్వహించిన ర్యాలీలో షా ప్రసంగించారు.



పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బెంగాల్ అసెంబ్లీ మిగతా 2లో

## అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు..

# ప్రధాని ఎక్కడని నిలదీసిన ఖర్గే

### సమావేశానికి ప్రధానమంత్రి ఎందుకు రాలేదు?'

- పార్లమెంట్ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం జరిగింది.
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోదీ హాజరుకాకపోవడాన్ని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ప్రశ్నించారు.



పార్లమెంట్ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం జరిగింది. పశ్చిమాసియా సంక్షోభంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిగతా 2లో

## నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు



- దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలంగాణ బీజేపీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు.
- అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు.

దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు మిగతా 2లో

## స్కూల్ యూనిఫామ్ ఆర్డర్ రద్దు వెనుక

# మతలబు ఏంటి?

### కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి
### ఇది ప్రజా ప్రభుత్వమా... లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా?

- స్కూల్ యూనిఫామ్ ఆర్డర్ రద్దు వెనుక మతలబు ఏంటి? టెస్కో ఆందోళన: కేటీఆర్ ప్రశ్నలు
- తెలంగాణ చేనేత సహకార సంఘానికి తెలంగాణ విద్యాశాఖ షాకిచ్చిన విషయం తెలిసిందే.
- 2026- 27 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తుల తయారీకి ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చేనేత శాఖకు లేఖ రాసింది.
- ఇప్పటికే సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీ కోసం గడువు ముగిసినా ఆర్డర్ ఇవ్వకపోవడంతో టెస్కో ఆందోళన చెందుతోంది.
- ఈ నిర్ణయంపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
- సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.
- ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలన? అని ప్రశ్నించారు.




తెలంగాణ చేనేత సహకార సంఘానికి తెలంగాణ విద్యాశాఖ షాకిచ్చిన విషయం తెలిసిందే. 2026- 27 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తుల తయారీకి ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చేనేత శాఖకు లేఖ రాసింది. ఇప్పటికే సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీ కోసం గడువు ముగిసినా ఆర్డర్ ఇవ్వకపోవడంతో టెస్కో ఆందోళన చెందుతోంది. ఈ నిర్ణయంపై మిగతా 2లో

## హ్యామ్ ముసుగులో 8వేల కోట్ల స్కామ్.. రోడ్ల అభివృద్ధి పేరిట లూటీకి తెరతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం




- ఆర్అండ్‌బీ నిధుల విడుదలపై నిర్లక్ష్యం
- బీఆర్ఎస్ పాలనలో 10వేల కి.మీ. రోడ్ల నిర్మాణం
- కాంగ్రెస్ హయాంలో కేవలం 112 కిలోమీటర్లే
- ట్రిపుల్ ఆర్‌పై మంత్రి ప్రకటనలు పచ్చి అబద్ధం
- సర్కార్ అక్రమాలపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తం
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం

కొత్త రోడ్ల అభివృద్ధి పేరిట కాంగ్రెస్ రూ.8వేల కోట్ల లూటీకి తెరతీసిందని, ప్రభుత్వం తెచ్చింది హ్యామ్ మోడల్ కాదు.. పక్కా స్కామ్ మోడల్' అంటూ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. మిగతా 2లో

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
శనివారం - 04 - ఏప్రిల్ - 2026

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామసభలు

**అభివృద్ధి కార్యక్రమాలను ఎగ్జిబిషన్ ద్వారా అధికారులకు**

**99 రోజుల అభివృద్ధి పనులపై బోనకల్ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను అభినందించిన అధికారులు**

**ప్రశాంత వాతావరణంలో కొనసాగిన బోనకల్ గ్రామపంచాయతీ గ్రామసభ**

**బోనకల్ గ్రామసభలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్**

**బోనకల్ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం కృషి అభినందనీయం**

**-వివిధ రాజకీయ పార్టీ నాయకులు**

**ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయాలి**

**బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధి ఎగ్జిబిషన్‌కు ప్రశంసలు**

( నేటి శుభోదయ బోనకల్ , ఏప్రిల్ 2 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తోందని బోనకల్ మండలం స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవిలు అన్నారు. గురువారం మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల్లో జరిగిన అభివృద్ధిపై చర్చించారు. గ్రామాల్లో పలు సమస్యలను ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలకు గ్రామపంచాయతీ పాలకవర్గాలతో భాగస్వామ్యమై గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ మహాలక్ష్మి పథకం ఆహార భద్రత కార్డు పెన్షన్లు, ఇందిరా డెయిరీ, డ్వాక్రా రుణాలు ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులు గ్రామ సభల్లో తమ నివేదికలను ప్రజలకు వినిపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా 99 రోజుల్లో బోనకల్ గ్రామంలో



గ్రామపంచాయతీ పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ను మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి లు పరిశీలించి సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులను, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి లను ప్రత్యేకంగా అభినందించారు.

### బోనకల్ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం కృషి అభినందనీయం

బోనకల్ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ పాలకవర్గం అనునిత్యం కృషి చేస్తోందని వివిధ రాజకీయ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయని వారు తెలిపారు. ఇటీవల నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం చేస్తున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు. అలాగే, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో గ్రామపంచాయతీ ముందుంటుందని, ఇదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని నాయకులు సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయాలి

బోనకల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా తరచూ వాహన రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలను నివారించేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులు తక్షణమే రోడ్డుపై రింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రత్యేకంగా పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలు, వాహనదారులు రాకపోకలు ఎక్కువగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, రింగ్ ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను తగ్గించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను రక్షించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఆర్ఓబి బ్రిడ్జికి మెట్లు లేక ప్రమాదాలు తక్షణ చర్యలు కోరిన స్థానికులు

బోనకల్ మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్‌పై ఉన్న ఆర్ఓబి బ్రిడ్జికి మెట్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్లు లేకపోవడం వల్ల ప్రజలు ప్రమాదకరంగా ఎక్కి దిగాల్సి వస్తోందని, ఈ కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఈ బ్రిడ్జిని ఉపయోగించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సురక్షితంగా రాకపోకలు సాగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్ఓబి బ్రిడ్జికి తక్షణమే మెట్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధి ఎగ్జిబిషన్‌కు ప్రశంసలు

బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటో చిత్రీకరణ ఎగ్జిబిషన్‌కు అధికారులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఫోటోలు, వివరాలతో ప్రదర్శించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో జరిగిన మార్పులను స్పష్టంగా చూపించేలా ఫోటో ప్రదర్శన ఉండడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పారదర్శక పాలనకు నిదర్శనమని, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం పులిహార ప్యాకెట్లను అందజేసింది.

## క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

**మత సమరస్యాలకు ప్రతీకగా తెలుగు ప్రజలు**

**మత గ్రంథాల బోధనలు ఆచరణీయం: కెఎల్ఆర్**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.క్రైస్తవ మతంలో అత్యంత పవిత్రమైన ఈరోజు... మానవాళి పాపల విముక్తి కోసం క్రీస్తుకు శిలువ వేయబడిన దినం.సమాధి నుంచి సజీవంగా వచ్చిన తర్వాత క్రీస్తును ఆరాధిస్తూ... గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం)ను జరుపుకుంటున్నారు.పవిత్రమైన ఈరోజున క్రైస్తవ సోదరులు ఉపవాసం ఉండి చర్చిల్లో నాటి నుంచి నేటి వరకు ప్రార్థనలు చేస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.అన్ని మతాలు శాంతి సమరస్యాలను కోరుకుంటున్నాయని.. ప్రజలంతా శాంతితో సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ... వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని కిచ్చెన్న కొనియాడారు.c

## శ్రీ శ్రీ శ్రీ కృత్య ప్రత్యంగిరా దేవి కోటి మహా యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల నాదర్గుల్ డివిజన్ సిరిపురం యాదయ్య గ్రౌండ్స్ లో శ్రీ శ్రీ శ్రీ సదాపూర్ణి కృత్య ఆనందం తంత్రి అయ్యర్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ శ్రీ శ్రీ కృత్య ప్రత్యంగిరా దేవి కోటి మహా యజ్ఞ మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... దేశం, రాష్ట్రం ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ



ఈ మహాయజ్ఞం నిర్వహించడం ఎంతో శుభప్రదమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ లక్ష్మణ్, బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, మల్లేష్, బీజేవైఎం నాయకులు సతీష్ నంద మరియు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి మరియు దొడ్డి కొమురయ్య జయంతి లో పాల్గొన్న కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ 346 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు మరియు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ తోపాటు మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణ గంటి సుభాష్.కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్లగారి చందు. తదితరులు పాల్గొన్నారు

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి**

**బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్**




( నేటి శుభోదయ :బోనకల్, ఏప్రిల్ -02:ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సాధనకు పునాది

**దొడ్డి కొమరయ్య 9 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 99 వ జయంతి సందర్భంగా పండితాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించి నిజాం జాగిర్దారుల బలవంతమైన వెట్టి చాకిరి నిర్మూలన కొరకు తెలంగాణ సాధన కోసం, జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కేవలం 19 ఏళ్లకే చిన్న వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టి తొలి అమరవీరుడ య్యాడని, నాడు ఆయన చూపిన త్యాగం మనందరకు స్ఫూర్తి అని, అందుకే మనం తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని, దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు మేమంతా కట్టుబడి ఉన్నామని, వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, జి. రవి చింతల పెద్ద వెంకయ్య, అల్లిక బక్కయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మల్లికార్జున్ నరేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని పులిమామిడి గ్రామంలో ఎల్లవేళలా మహిళలకు వెన్నంటే ఉంటానంటున్న వార్డు మెంబర్ అలువల అనురాధ అశోక్, సర్పంచ్ చొరవతో పులిమామిడి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణంలో లో భాగంగా స్లాబ్ వేయటం ఎంతో సంతోషంగా ఉందని అనురాధ అశోక్, చేపటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, ఉపసర్పంచ్ పాపగల్ల రాములు, మరియు వార్డు మెంబర్ పాపగల్ల మహేష్,జల ప్రవీణ్, అనేగౌని మహేశ్వరి,వెంకయ్య, బట్టు, శ్రీవాణి,మల్లేష్, యువనాయకులు రెవెల్ల సాయి, తదితరులు పాల్గొనారు

## జీసస్ మహాత్యాగానికి గుర్తు "గుడ్ ఫ్రైడే". కప్పటి పాండురంగారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ..జగతికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు కల్వరిగిరిపై శిలువనెక్కిన రోజు గుడ్ ఫ్రైడే...పాపభూయిష్టమైన నరుడి దుష్ప్రవర్తన త్యాగపూరితం,ప్రేమ పూరితం కావాలని, శాంతియుత సమాసజం కోసం,మానవాళి పట్ల ప్రేమ...నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ,ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం జీసస్ జీవితం. జీసస్ సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం తన రక్తాన్ని చిందించిన యేసు జీవితం ఆదర్శంగా తీసుకోని ప్రేమతో జీవిద్దాం....


ఏసు త్యాగానికి అదే సార్థకత గుడ్ ఫ్రైడే ఆంతర్యం ఇదే!

ప్రతి ఇల్లు,ప్రతి హృదయం ఆనందంతో నిండాలని ఆ భంగవంతుని కరుణా కటాక్షములు మీపై కురవాలని ఆశిస్తూ..

క్రైస్తవ సోదర సోదరీమణులందరికి

తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మొదటి ఛైర్మన్ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగారెడ్డి

## 14 న స్వర సరిగమ స్వరవల్లరి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ :: స్వర సరిగమ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 14 న ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి ఉన్నత పాఠశాల ఆవరణలో పాటకు పట్టాభిషేకం శీర్షికన స్వర వల్లరి జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు కాలె జనార్ధన్,ముల్లగిరి లక్ష్మణ్ తెలిపారు.ఆ రోజు ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 వరకు స్వరవల్లరి జరుగుతుందని,సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 10 వరకు సినీ సంగీత విభావరి నిర్వహించ బడుతుందని వివరించారు. స్వర వల్లరిలో పాల్గొనే పురుష గాయకులు మూడు పాటలకు గాను ప్రవేశ రుసుముగా రూ.1000 , మహిళలు రూ.800లు చెల్లించాల్సి వుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబాబాద్ పోలీస్ శాఖలో'శబరీష్' మార్క్ ప్రక్షాళన

**- అవినీతి తిమింగలాలకు ఇక చమటలే**

**సి.ఐ.ల బదిలీలు కేవలం ఆరంభమే తదుపరి టార్గెట్ ఎవరు**

**- న్యాయం తప్పితే వేటు తప్పదు కిందిస్థాయి సిబ్బందికి ఎస్పీ స్ట్రాంగ్ సిగ్నల్స్**

ఖమ్మం, మహబూబాబాద్, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఖాకీ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో దూసుకుపోతున్న ఎస్పీ శబరీష్ తాజాగా శాఖలో పేరుకుపోయిన అవినీతి జడలను కత్తిరించే పనిలో పడ్డారు.

## - సి.ఐ.ల తర్వాత 'వేటు' ఎవరిపై

ఇటీవలే జిల్లాలో పలువురు సి.ఐ.లను బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయం కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని పోలీస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సి.ఐ.ల బదిలీల తర్వాత ఇప్పుడు అందరి కళ్లు ఎస్.ఐ.లు, కిందిస్థాయి రైటర్లు, హెడ్ కానిస్టేబుళ్లపై పడ్డాయి. ఎవరైతే స్టేషన్లలో తిష్టవేసి, పైరవీకారులతో చేతులు కలిపి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారో, వారి చిట్టా ఇప్పటికే ఎస్పీ కార్యాలయానికి చేరినట్లు సమాచారం.

## - వణుకుతున్న 'అవినీతి తిమింగలాలు'

చట్టాన్ని చుట్ట చుట్టేసి, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కొందరు కిందిస్థాయి అధికారుల గుండెల్లో ఇప్పుడు ఎస్పీ పేరు వింటేనే వణుకు మొదలైంది. "పని చేసే వారికి నా అండ ఉంటుంది. తప్పు చేసే వారికి శిక్ష తప్పదు" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్పీ శబరీష్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచారు.

- "బాధితుడి కన్నీరు తుడవని ఖాకీ డ్రెస్ ఎందుకు? న్యాయం వైపు అడుగులు వేయండి ప్రజల నమ్మకాన్ని కాపాడండి " : జిల్లా ఎస్పీ శబరీష్ హెచ్చరిక

## శాఖలో ప్రక్షాళన, సామాన్యుడికి భరోసా,

స్టేషన్ కు వచ్చే సామాన్యుడికి న్యాయం జరగాలని, పైరవీలకు తావుండకూడదని ఎస్పీ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేయడంతో, అక్రమార్కులు ఇప్పుడు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.మొత్తానికి, ఎస్పీ శబరీష్ మార్క్ ప్రక్షాళనతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో కొత్త ఉత్తేజం రావడమే కాకుండా, తప్పు చేసే వారికి మాత్రం సింహస్వప్నంలా మారుతోంది. తదుపరి బదిలీల జాబితాలో ఎవరి పేర్లు ఉన్నాయో అన్న భయం ఇప్పుడు కిందిస్థాయి సిబ్బందిని వెంటాడుతోంది.

## సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని శుక్రవారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ త్వంగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, నేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని, వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో ఎదురైన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘ నాయకులు కూరాకుల నాగభూషణం, కురుమ సంఘ జిల్లా అధ్యక్షులు మాయర గంగయ్య, గౌరవ సలహాదారు చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గూడె మల్లయ్య, భూక్యా శోభా నాయక్, కొరిపల్లి శ్రీనివాస్, పెల్లూరి విజయ్ కుమార్, సాదిక్ అలీ, మేకల సుగుణా రావు, చావల నాగరాజు, మూడుముంతల గంగరాజు, తమ్మారపు బ్రహ్మయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరుణామయుని త్యాగాలవలనే సర్వ మానవాళికి రక్షణ

**- సర్వ మానవాళి రక్షణ కోసమే సిలువ మోసిన ఏసుప్రభువు**

**దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి**

**గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో ఖమ్మంలో ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలందరిలో వసుదైక కుటుంబం అనే భావన వెల్లి విరియాలని ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు లో ఉన్న నార్త్ ప్యారిస్ సెయింట్ ముజ్జకొని చర్చ్ నుంచి ప్రారంభమైన సిలువ యాత్రను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపాల నుంచి రక్షించడానికి ఏసుప్రభు సిలువ మోసారని కఠినమైన శ్రమలను అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు ఎన్నో కష్టాలతో బాధింపబడి జనుల రక్షణ కోసం ప్రాణాలర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుప్రభు అని తెలిపారు. బడుగు బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు లోక రక్షకుడు అని తెలియజేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పెద్ద మనసుతో తమ తీర్పును పునః సమీక్షించుకోవాలని కోరారు. ఖమ్మం వైరా రోడ్ ఆర్ సి ఎం చర్చి నుంచి ప్రత్యేక వాహనంలో సిలువ ధారణ సన్నివేశాలను ప్రదర్శిస్తూ సిలువయాత్ర నిర్వహించారు. 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న యువకుడు నవీన్ ను ఏసుప్రభు వేషధారణలో సిలువపై ఉంచి భటులు విపరీతంగా కొట్టే సన్నివేశాలను ప్రదర్శించగా మహిళా భక్తులు బోరున రోదించారు. దాదాపు 5000 మంది భక్తులతో ఎనిమిది కిలోమీటర్లు ఆధ్యాత్మిక గేయాలతో, భక్తి ఉపన్యాసాలతో నార్త్ ప్యారిస్ చర్చి నుంచి సిలువయాత్ర వైరా రోడ్డు అంబేద్కర్ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి మీదగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకుంది. కరుణగిరి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ జి సురేష్, ఫాదర్ జ్ఞానేష్, ఫాదర్ జయరాజు, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ ఏసు రాజు, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ రాజు, ఫాదర్ టి ఆంటోనీ, కొమ్ము ప్రసాద్, ముత్తమాల ప్రసాద్,బ్రదర్స్, సిస్టర్స్, పలు ఆర్.సి.యం చర్చ్ ల సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం అనంతరం ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్ మీడియాతో మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రాణం పెట్టిన మహానుభావుడు అని అన్నారు. నిరంకుశ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి రైతుల హక్కుల కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్ప యోధుడు అని కొనియాడారు. తెలంగాణలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం పోరాడిన దొడ్డి కొమరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఆయన చూపిన పోరాట మార్గంలో నడుస్తూ సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.తెలంగాణలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. దొడ్డి కొమరయ్య త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం పోరాడే ధైర్యం నాయకుల్లో ఉండాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చల తిరుమల రావు , ఖమ్మం నగర బీసీ సెల్ అధ్యక్షులు మేకల సుగుణరావు, మాటూరు లక్ష్మీనారాయణ, నగర ప్రచార కార్యదర్శి షకీన, బోజెడ్ల రాంమోహన్ ,బీఆర్టీయూ నాయకులు ఎండీవై పాషా, చిన్న మల్లేశం, కురుమ ఆరంపుల వీరభద్రం, సత్తార్ మియా, ఉస్మాన్ నెమలి కిషోర్, కుదురుపాక నర్సయ్య,రఫీ, ఆసిఫ్, మోటే కుమార్, ఫణికృష్ణ, పిడతల రామ్మూర్తి, తోడేటి లింగరాజు, చిత్తారు హిందుమతి,మాధవి, పోలే పొంగు వెంకట్, పిట్టల తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఖేడ్

: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

- రూ. 21 కోట్లతో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మండలంలోని మూడు గుంటల్ నుండి సంజీవన్ రావుపేట్, కద్పల్ మరియు సిర్గాపూర్ నుండి గౌడ్ గామ్ వరకు దీ (రహదారులు & భవనాలు) శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రూ. 21 కోట్ల రూపాయల నూతన రోడ్డు పనులకు శుక్రవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల అనుసంధానానికి మరియు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ నూతన రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల రవాణా కష్టాలు తీరనున్నాయని, ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.ఈ రోడ్డు వలన నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం ఎంతో మేలు జరుగుతుందని హైదరాబాద్ నుండి సిర్గాపూర్ మండలానికి మరియు కంగ్టి మండలనికి వేల్లె ప్రజలకు తొందరగా వెళ్ళే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.నియోజకవర్గంలో రోడ్లు ఈ పరిస్థితి రావడానికి గత 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ దే కనీసం రోడ్ల పైన గుంతలు పడితే కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదని అప్పుడు చిన్న చిన్న గుంతలు మూయకపోవడం వలన ఈరోజు రోడ్లు ఈ పరిస్థితి రావడానికి కారణమైందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ కి అండగా నిలవాలి : సిపిఐ నేత మహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ : స్థానిక 52 వ డివిజన్ లో సిపిఐ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 2వ రోజు శుక్రవారం ఇంటిటి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఇబ్బందులు అడుగుతూ పథకాల పరిస్థితిపై మాట్లాడుతూ నిరంతరం సిపిఐ పార్టీ అండగా నిలుస్తుందని, ఖమ్మం నగరం 60శాతం సిపిఐ ఇచ్చిన ఇల్లు స్థలాలు, పట్టాలు అభివృద్ధి కానీ ఉందని అన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ కమ్యూనిస్టుల అండతో ప్రభుత్వం నడుపుతూ మన ముఖ్యమంత్రి కేరళ కి వెళ్లి కమ్యూనిస్టులు బీజేపీ ఒకటే అనటం సిగ్గు చేటని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పరిస్థితి అందరికి తెలుసు అని బీజేపీ అంటేనే చెమటలు కారే రేవంత్ రెడ్డి బీజేపీ భయం తో బీజేపీ తో కుమ్మక్కు అయ్యి ముస్లిం మైనారిటీ లకు రాష్ట్రంలో ఏ పథకం ఇవ్వకుండా నిధులు విడుదల చేయకుండా అణిచి వేస్తూ వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి కమ్యూనిస్టుల గురించి మాట్లాడే అర్హత లేదు అని అన్నారు. ఎక్కువ మాట్లాడితే బుద్ధి చెబుతాం అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు, టూ టౌన్ కార్యదర్శి యానాల సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు ఎస్ కే సైదా, జాల నరసింహారావు, ఎస్ కే చానా, కే సతీష్ రెడ్డి, సి హెచ్ శరబంది, పిచ్చయ్య, ఎస్ కే కరీం, ఎం డి రహిమన్, ఎం డి మజీద్, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ లో భగవద్గీత పారాయణం, శ్రీ దత్తాత్రేయ ఉత్సవ పల్లకి సేవ ఊరేగింపు,

**హనుమాన్ జయంతి వేడుకలు**

**-ఆదిగురువు ఆశీర్వాదం: దత్తాత్రేయుడు జ్ఞానానికి, యోగానికి అధిపతి**

**-పల్లకి సేవలో పాల్గొనడం వల్ల ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందుతుంది.**

**-హనుమాన్ చాలీసా: హనుమాన్ చాలీసా, సుందరకాండ**



నారాయణఖేడ్ మార్చి 3 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీలో ప్రతి నెల మొదటి గురువారం దత్తాత్రేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు సాయి స్వామి దత్తాత్రేయునికి క్షీరాభిషేకం నిర్వ హించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భం గా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ..19.వ సారీ భగవద్గీత పారాయణం ముగింపు కార్యక్రమం అనంతరందత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నారాయణఖేడ్: పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం దత్తాత్రేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు తమలపాకుల మాల వేయడం అత్యంత ఫలప్రదం.వైభవంగా జరిగాయి. ఉదయం నుండి ఆలయానికి భక్తులు భారీ గా భక్తులు తరలివచ్చి .జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగాయి.అదే రోజు రాత్రి 7:00 గంటలకు దత్తాత్రేయ ఉత్సవ పల్లకి సేవ స్వామివారి ఊరే గింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాత స్వీకరణదాతలు గారవి (ఉపాధ్యాయుడు) అనంత్ సాగర్ వాస్తవ్యులుమరియు విజయ భర్త అంబాదాస్ నారాయణఖేడ్ పట్టణ జంట గ్రామ మైన మంగళ్ పేట్ వారు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మా నించారు. అదే రోజు దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో గురువారం రాత్రి 9:00 గంటల నుండి శుక్రవారం ఉదయం 5:00 గంటల వరకు తెలుగు భజన కీర్తనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ ఆలయ కమిటీ అధ్యక్షులు: మహాశెట్టి శివ్ లింగ్ పాటిల్, ముత్యపు హనుమాన్లు, మహాశెట్టి కాశీనాథ్ పాటిల్, మరియు ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల మహేష్ కుమార్ (ఉపాధ్యాయుడు), పెండ్కర్ దీపక్ (ఉపాధ్యాయుడు), దత్తు సౌకారి, దారం కృష్ణమూర్తి,కిషన్ రావు, వెంకట్ రావు, వడ్ల జ్ఞానేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కంగ్టి మండలానికి నూతన ఎమ్మార్వో గంగా భవాని కి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలానికి నూతనంగా నియమితులైన ఎమ్మార్వో గంగా భవాని కి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలని నాయకులు కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లోండే నర్సింహులు మాట్లాడుతూ...గంగా భవాని తన పదవిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సిద్ధేశ్వర ఉపాధ్యక్షులు చన్నబసప్ప, మొగ్లప్ప, సంతోష్, సంతోష్ రెడ్డి, విఠల్, విశ్వనాథ్, మజారుద్దీన్, మహిపతి నాయక్ తదితరులు మండలంలోని సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భూమి సంబంధిత సమస్యలు, రెవెన్యూ సేవలలో ఆలస్యం, పేదల సంక్షేమ పథకాల అమలులో లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన గంగా భవాని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మార్వో కి ఘనంగా సన్మానించారు.

## సెలవుల సమయంలో అప్రమత్తంగా ఉండండి హద్నూర్ ఎస్సై దోమ సుజిత్




నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి: జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ పోలీస్ కార్యాలయంలో గురువారం ఎస్సై దోమ సుజిత్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. ప్రస్తుతం సెలవుల కాలం ప్రారంభమవడంతో చాలా మంది కుటుంబాలతో కలిసి విహారయాత్రలు, శుభకార్యాలు తదితర కారణాలతో ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లడం జరుగుతుందని, ఈ పరిస్థితిని ఉపయోగించుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో దొంగలు బంగారం, నగదు పై ఆశపడి ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నారని హెచ్చరించారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరం లేకుండా ఇంట్లో అధిక మొత్తంలో బంగారం, నగదు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, ఇంటిని తాళం వేసి వెళ్లే ముందు పొరుగువారికి లేదా నమ్మకమైన వారికి సమాచారం ఇవ్వడం మంచిదని సూచించారు. "మన ఇంట్లోకి ఎవరూ రారు" అనే నిర్లక్ష్య భావన వద్దని, ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చని గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రజల సహకారం లేకుండా నేర నియంత్రణ సాధ్యం కాదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ, అందరూ అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్సై దోమ సుజిత్ తెలిపారు.

## మధ్యవర్తుల నుంచి దూరంగా ఉండండి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచన



నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:రైతులకు న్యాయం చేయడం, వారి పంటలకు తగిన ధర కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎంతో శ్రమించి పండించిన పంటకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం శనగలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 5,875 మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు మధ్యవర్తులను నమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించి లాభపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు, సంఘం అధ్యక్షులు, నిర్వాహకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి :బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి అందించిన స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కూన వనిత సంతోష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య, పురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా గొల్ల కురుమ అసోసియేషన్ అధ్యక్షులు మల్లయ్య యాదవ్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బోనకల్ గ్రామంలో అభివృద్ధి ప్రతిభను ప్రతిబింబించే వినూత్న ప్రయత్నం

**బోనకల్ గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం: సర్పంచ్ జ్యోతి కొండ**

బోనకల్, ఏప్రిల్ 03 :: బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆవరణలో ఫోటో చిత్రీకరణ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రత్యేకంగా ముందుండి నిర్వహించడం విశేషం.గ్రామంలో నిర్వహించిన రహదారి నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థలు, పరిశుభ్రత చర్యలు, పచ్చదనం కార్యక్రమాలు తదితర అభివృద్ధి పనులను ఈ ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు స్పష్టంగా చూపించారు. దీనివల్ల గ్రామ ప్రజలు తమ గ్రామంలో జరిగిన మార్పులను ప్రత్యక్షంగా చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా స్థానికులు సర్పంచ్ జ్యోతి కొండ కృషిని మరియు పంచాయతీ పాలకవర్గం, మల్టీపర్పస్ వర్కర్ల పనితీరును ప్రశంసిస్తూ, గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి పారదర్శక కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ చర్య ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

**బోనకల్ గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం**





**: సర్పంచ్ జ్యోతి కొండ**

బోనకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే మండల అధికారులతో పాటు స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరమని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాల్లో అందరి భాగస్వామ్యం ఉంటేనే వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఇలాంటి సహకారంతో బోనకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని సర్పంచ్ జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ, కార్యదర్శి కోలా రాజేశ్వరి, పంచాయతీ పాలకవర్గం ఆశాభావం వ్యక్తం చేశారు.

# భక్తులకు కీలకమైన వారధి గోదావరి పై వంతెన

**– భద్రాచల గోదావరి బ్రిడ్జి కి 60 వసంతాలు**



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ శ్రీ రాముని దర్శనానికి వచ్చే భక్తులకు వారధిగా నిలిచిన భద్రాచలం గోదావరి వంతెన 60 వసంతాలు పూర్తి చేసుకుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఈ వంతెన విశేషాలను ఆయన "నేటి శుభోదయ " ప్రతినిధి కి తెలుపుతూ ఆరు దశాబ్దాలక్రితం వరకు శ్రీరాముని దర్శనానికి వచ్చే భక్తులు కొత్తగూడెం ( భద్రాచలం రోడ్ రైల్వేస్టేషన్ ) వరకు రైలులో వచ్చి అక్కడి నుండి బూర్గుంపాడు సమీపానగల గుమ్మూరు వరకు బస్సులో వెళ్లి తరువాత అక్కడినుండి గోదావరినది పై పడవప్రయాణం చేసేవారు. ఆ రోజుల్లో ఇదే ఏకైక మార్గం. అప్పట్లో ఒకసారి నది లో పడవ మునిగిపోయి భక్తులందరు మృత్యువాత పడిన సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విశాదాన్ని నింపటంతో ఈ నది పై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1959 డిసెంబర్ 16 వ తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ వంతెన 1. 20 కిమీ పొడవు, 80 అడుగుల ఎత్తు, 12. 5 మీ వెడల్పు ఉంటుంది. 1965 జులై 13 వ తేదీన అప్పటి భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ బ్రిడ్జి ని లాంఛనంగా ప్రారంభించారు. భద్రాచల పుణ్యక్షేత్ర సందర్శన సులభతరం చేయటమే కాకుండా వ్యాపార వాణిజ్య పరంగా ఆ ప్రాంతం విశేషంగా అభివృద్ధి చెందటంలో ఈ బ్రిడ్జి ఎంతగానో ఉపకరించింది. అనేకమార్లు వరదలకు తట్టుకొని గర్వంగా నిలబడి వైభవోపేతంగా విరాజిల్లుతున్న " గోదావరివంతెన " శ్రీరాముని దివ్యానుగ్రహంవల్ల నూరు వసంతాలు పూర్తిచేసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ అభిలషించారు.

## దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు భక్తుల సందడి

**– హనుమాన్ చాలీసా, సుందరకాండ**

**– పఠించడం ఈ రోజున చాలా విశేషం.**




నారాయణఖేడ్ మార్చి 3 నేటి శుభోదయ ప్రతినిధి:హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం దత్తాత్రేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు తమలపాకుల మాల వేయడం అత్యంత ఫలప్రదం.వైభవంగా జరిగాయి. ఉదయం నుండి ఆలయానికి భక్తులు భారీ గా భక్తులు తరలివచ్చి .జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలోదత్తాత్రేయ ఆలయ కమిటీ అధ్యక్షులు: మహాశెట్టి శివ్ లింగ్ పాటిల్, ముత్యపు హనుమాన్లు, మహాశెట్టి కాశీనాథ్ పాటిల్, మరియు ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల మహేష్ కుమార్ (ఉపాధ్యాయుడు), పెండ్కర్ దీపక్ (ఉపాధ్యాయుడు), దత్తు సౌకారి, కిషన్ రావు, వెంకట్ రావు, దారం కృష్ణమూర్తి,వడ్ల జ్ఞానేశ్వర్, పట్టణ ప్రజలు, భక్తులు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

**కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03,( నేటి శుభోదయ),జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 01 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్ కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు.శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పన కు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాల ని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

## సనత్‌నగర్‌లో మిన్నంటిన 'గుడ్ ఫ్రైడే' ప్రార్థనలు

**భక్తిశ్రద్ధలతో క్రాస్ ర్యాలీ**



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 03, 2026.:లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ సనత్‌నగర్ నియోజకవర్గంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ ర్యాలీ (సిలువ యాత్ర) స్థానికులందరినీ ఆలోచింపజేసింది.స్థానిక ఇమ్మానుయేల్ ఎం.బి. చర్చి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని పాస్టర్ రెవ. ఎ. శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఏసుక్రీస్తు తన మరణం ద్వారా మానవాళికి అందించిన త్యాగాన్ని, ఆయన పడిన శ్రమలను గుర్తుచేస్తూ భక్తులు నిశ్శబ్దంగా, భక్తి భావంతో ఆధ్యాత్మికంగా పురవీధుల గుండా సాగారు. ఏసుక్రీస్తు సిలువను మోస్తున్న దృశ్యాలు, ఆయన కష్టాలను ప్రతిబింబించే కథాంశాలు ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా రెవ. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ.. "మానవాళి మనుగడ కోసం, పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను బలి ఇచ్చారు. ఆయన చూపిన ప్రేమ, దయ, కరుణ మరియు క్షమాగుణం నేటి సమాజానికి ఎంతో అవసరం. క్రీస్తు మార్గంలో నడుస్తూ తోటివారి పట్ల జాలిని ప్రదర్శించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి."

ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ పరిధిలోని వివిధ చర్చిల ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో ఐక్యంగా పాల్గొన్నారు . ముఖ్యంగా మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సి.ఎస్.ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియోన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ ఈ కార్యక్రమ నిర్వహణలో రేవ్. కె.జె. క్లెమెంట్, గేర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, బెంజమిన్ డబెట్టా, కె. సనీల్, బిజి విలియం తదితరులు పర్యవేక్షకులుగా వ్యవహరించి, వేడుకలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

## తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి నియామకం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ....తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవితమ్మ దీవెనలతో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఎలిమినేడు గ్రామానికి చెందిన మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ జాగృతిలో సీనియర్ నాయకుడిగా ఉన్న విజయకిరణ్ రెడ్డి, స్వతహాగా వ్యవసాయదారుడు కావడంతో పాటు పాడిపరిశ్రమపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా సుపరిచితులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా, సమస్యల పరిష్కారానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాకుండా, నేడు రైతుల శ్రేయస్సు మరియు సామాజిక మార్పు కోసం కవితమ్మ నాయకత్వంలో రైతు విభాగం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కవితమ్మ ఆశయాలకు అనుగుణంగా, రైతుల గొంతుకగా ఈ విభాగం పనిచేస్తుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడు విజయకిరణ్ రెడ్డికి పాండురంగారెడ్డి సూచించారు. అవసరమైతే రైతుల పక్షాన ప్రభుత్వంపై పోరాడాలని, రైతు శ్రేయోభిలాషులను ఏకం చేస్తూ జాగృతి బలోపేతానికి విశేషంగా కృషి చేయాలని కోరారు.తమ ఈ నియామకం పట్ల నూతన అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితమ్మ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రైతుల పక్షాన నిలబడి సంస్థ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డికి, రావడానికి సహకరించినతోటి జాగృతి నాయకులకు ధన్యవాదాలుతెలిపారు.కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ఏడో వార్డులో ప్రజా పాలన వార్డు సభ నిర్వహణ

**7 వార్డు కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి**



సదాశివపేట ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పరిధిలోని ఏడో వార్డులో అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏడవ వార్డులో ని పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక వార్డు సభలో కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వార్డు అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. వార్డు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటికి తక్షణ పరిష్కారం కోరారు. స్పందించిన అధికారులు సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి. వార్డు ఆఫీసర్ అంబదాస్ . కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అయూబ్. అంజిరెడ్డి. ప్రమోద్. నయుం. గణేష్. మున్నూరు శేఖర్. మాజీ సర్పంచ్ గొల్ల కృష్ణయ్య. సూర్ రెడ్డి. వార్డు ఆర్పీలు. శోభారాణి. వీరమని. అంగన్వాడి టీచర్ సువర్ణ. కార్యాలయ సిబ్బంది. బిల్కల్ నర్సింలు. అఫ్జల్. నవీన్. వార్డు ప్రజలు పాల్గొన్నారు



## ఏసుక్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేసిన పవిత్రమైన రోజు

**– మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు.**



సదాశివపేట ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా సీఎస్ఐ చర్చి పాస్టర్ గిరి ప్రసాద్ మరియు ప్రేమ స్వరూపి చర్చి ప్రేమ్ కుమార్, సామెల్ పాస్టర్ ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక చిరు గుడ్ ఫ్రైడే ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు మన పాపాల కొరకు తన ప్రాణాన్ని త్యాగం చేసిన పవిత్రమైన రోజు ఈ శుభ శుక్రవారం. ఆయన చూపిన ప్రేమ, క్షమ, త్యాగం మన జీవితానికి మార్గదర్శకాలు. మన హృదయాల్లో దయ, కరుణ, సహనం పెంచుకుని, ఇతరులకు సహాయం చేయడం ద్వారా ఆయన బోధనలను ఆచరిద్దామన్నారు. ఈ రోజు మనం మన తప్పులను పరిశీలించుకుని, మంచి మార్గంలో నడవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సత్యంరాజు, సామెల్, రాజు, సుందర్, మానేయ్య, కృష్ణ, సామిల్, రత్నమ్మ, భారతమ్మ, ఏసమ్మ, లతా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం త్రివేణి పాఠశాలలో జరిగిన 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్స్ డాక్టర్ ఎస్ రాంబాబు హాజరయ్యారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు. అంతే కాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచిస్తూ, పిల్లలు సైంటిఫిక్ అప్రోచ్ పెంపొందించుకోవాలని తెలియజేశారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వారి ప్రాముఖ్యతని వివరించారు.కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి మరో అడుగు బినూతన డిగ్రీ కళాశాల భవనం ప్రారంభోత్సవం



వికారాబాద్ 03 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ డైట్ కాలేజీ ప్రాంగణంలో నిర్మించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి. గీతా లక్ష్మీ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, సత్యం సేట్, కిషన్ నాయక్ తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, విద్య అభివృద్ధి ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కళాశాల మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమని ఆయన అన్నారు.కళాశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న శాసనసభాపతికి ప్రిన్సిపల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్త భవనం ప్రారంభంతో విద్యార్థులకు మెరుగైన వసతులు లభించి, ఉన్నత విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.



## రూ.200 కోట్ల అవినీతి ఆరోపణలు.. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో కలకలం

**–మాజీ బడంగ్‌పేట్ మేయర్ మౌనం**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలోని బడంగ్‌పేట్ సర్కిల్,శంషాబాద్ జోనల్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది.ఈ అవినీతి అక్రమాలు జరిగిన విషయం స్పష్టమవుతున్నప్పటికీ,బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఈ అక్రమాలు ఆయన పదవీకాలంలోనే జరిగినందున,ఆయన ప్రమేయం కూడా ఉండవచ్చనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.200 కోట్ల మేర అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ఎంత మేర అక్రమాలు జరిగాయో ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.మేయర్ వెంటనే ఈ అంశంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి.లేనిపక్షంలో బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతిలో ఆయనకు కూడా సంబంధం ఉందని భావించాల్సి వస్తుంది.అదేవిధంగా,కాంగ్రెస్ పార్టీ పేరును అడ్డంగా పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 10 మంది ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్ కావడం ఈ అక్రమాలకు నిదర్శనం.ఇంకా,అన్నాల రాజేందర్ రెడ్డి అనే కాంట్రాక్టర్‌ను బినామీగా ఉపయోగించి, అనుభవం లేకపోయినా రూ.13 కోట్ల విలువైన పనులు అప్పగించడం చట్టవిరుద్ధం కాదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.దీన్ని బట్టి కూడా అవినీతి జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.ఈ విషయాలపై తక్షణం సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.లేకపోతే మేమే స్వయంగా జిల్లా,రాష్ట్ర నాయకత్వానికి వినతిపత్రాలు సమర్పిస్తాము.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా మజ్జిగ పంపిణీ




మల్కాజిగిరి, ఏప్రిల్ 3:మల్కాజిగిరి చౌరస్తాలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రాన్సిస్, జెండక్, డేవిడ్, ఆటోనీ, బబ్లీ, మూర్తి, హరిక్, హరి, భరత్ కుమార్ తదితర క్రైస్తవ సహోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు

## వికారాబాద్‌లో ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర




వికారాబాద్ 03ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అలంపల్లి వీర హనుమాన్ మందిర్ నుంచి ప్రారంభమైన ఈ మహోత్సవ శోభాయాత్ర బీజేఆర్ చౌరస్తా వద్ద ఉన్న పెద్ద హనుమాన్ మందిర్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. హనుమాన్ ఉత్సవ సమితి (గంగవరం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి నామస్మరణతో పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్



నినాదాలతో వీధులను మార్మోగించారు. సంప్రదాయ వాద్యాలు, భక్తి గీతాలు, కీర్తనలు మధ్య స్వామివారి చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహించారు. యువత, పెద్దలు, మహిళలు, పిల్లలు అనే తేడా లేకుండా హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, అనిల్, జైపాల్, జగదీష్, రాజేందర్ తదితరులు పాల్గొని శోభాయాత్ర విజయవంతం కావడానికి కృషి చేశారు. భక్తులందరూ స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని భక్తి పరవశంలో ముగించారు.

# డీలిమిటేషన్ జనాభా ఆధారంగా ప్రజాస్వామ్యానికి సమాన ప్రతినిధిత్వం

**రాజశేఖర్ ఆవుటి న్యాయవాది**



వికారాబాద్ 03ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా భారతదేశం వంటి విస్తారమైన ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండటం అత్యంత ముఖ్యమైన విషయం. జనాభా మార్పులు, పట్టణీకరణ, వలసలు వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉంటుంది. ఈ అసమానతలను సరిచేసి ప్రజలకు సమాన ప్రతినిధిత్వం కల్పించడానికి ఉపయోగించే ప్రధాన విధానం డీలిమిటేషన్.డీలిమిటేషన్ అంటే దేశంలోని పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నియోజకవర్గాల సరిహద్దులు, పరిమాణం మరియు స్థానాల సంఖ్యను తాజా జనాభా గణాంకాల ఆధారంగా పునర్వ్యవస్థీకరించే ప్రక్రియ. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రతి నియోజకవర్గంలో సాధ్యమైనంత వరకు సమాన జనాభా ఉండేలా చూసి, ప్రతి ఎంపీ లేదా ఎమ్మెల్యే ఒకే స్థాయి ప్రజలను ప్రతినిధ్యం వహించేలా చేయడం. ఈ విధానం ద్వారా ప్రజాస్వామ్యంలో సమానత్వం బలపడుతుంది.భారత రాజ్యాంగం ఈ ప్రక్రియకు స్పష్టమైన ప్రాతిపదికను అందించింది. ప్రతి జనగణన తర్వాత పార్లమెంట్ స్థానాల పునర్విభజనకు ఆర్టికల్ 82, రాష్ట్ర అసెంబ్లీ స్థానాల పునర్విభజనకు ఆర్టికల్ 170 మార్గదర్శకత్వాన్ని ఇస్తాయి. ఈ ప్రక్రియను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ కమిషన్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి నాయకత్వం వహిస్తారు; ఎన్నికల సంఘం మరియు రాష్ట్రాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. కమిషన్ తీసుకునే నిర్ణయాలు తుది నిర్ణయాలుగా పరిగణించబడతాయి మరియు కోర్టులో సవాలు చేయడం సాధ్యం కాదు.డీలిమిటేషన్ యొక్క ముఖ్య లక్ష్యం సమాన ప్రతినిధిత్వం. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎక్కువ స్థానాలు ఇవ్వడం, తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలకు తక్కువ స్థానాలు ఇవ్వడం ద్వారా ప్రతి ఓటుకు సమాన విలువ కల్పించడం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకాన్ని పెంచుతుంది మరియు ప్రాంతాల మధ్య అసమానతలను తగ్గిస్తుంది.భారతదేశంలో ఇప్పటివరకు 1952, 1963, 1973 మరియు 2002లో ప్రధానంగా నాలుగు సార్లు డీలిమిటేషన్ జరిగింది. అయితే 1976లో జనాభా నియంత్రణ చర్యలను ప్రోత్సహించడానికి స్థానాల పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అందువల్ల 2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు.2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ దేశ రాజకీయ సమతౌల్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తాజా జనాభా గణాంకాల ఆధారంగా ఉత్తర భారత రాష్ట్రాలకు పార్లమెంట్ స్థానాలు పెరగవచ్చు. అదే సమయంలో జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉండొచ్చు. ఈ పరిస్థితి ప్రాంతీయ సమతౌల్యంపై చర్చలకు దారితీస్తోంది.డీలిమిటేషన్ ప్రక్రియకు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. జనాభా ఆధారంగా స్థానాలు మారడం వల్ల అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే భావన ఉంది. అలాగే రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాల సరిహద్దులు మార్చే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఈ ప్రక్రియను పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం అత్యంత అవసరం.మొత్తంగా చూసుకుంటే, డీలిమిటేషన్ అనేది కేవలం నియోజకవర్గాల సరిహద్దుల మార్పు మాత్రమే కాదు; ఇది ప్రజాస్వామ్యానికి హృదయం లాంటిది. ప్రతి పౌరుడికి సమాన ప్రతినిధిత్వం కల్పించడమే దీని అసలు లక్ష్యం. సమర్థవంతమైన మరియు నిష్పక్షపాత డీలిమిటేషన్ ద్వారా మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది.

# యస్.బి.ఐ.టి. లో అట్టహాసంగా ఆరోహన్ - 26

**- ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు**

**- ముఖ్య అతిధిగా హాజరైన డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్. రామస్వామి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆరోహన్ - 2026 విద్యార్థుల కేరింతల నడుమ వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో 40 కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించి వాటి పనితీరు గురించి పూర్తిగా వివరించారు. తొలుత ఆరోహన్ కార్యక్రమాన్ని డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్., భారత్ డైనమిక్స్ లిమిటెట్ డిప్యూటి జనరల్ మేనేజర్ రామస్వామి సౌందర్యరాజన్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రామస్వామి మాట్లాడుతూ ప్రస్తుత కృతిమ మేధస్సు యుగంలో ఉద్యోగభద్రత, ఉద్యోగాలపై ఆందోళన ఉన్న నేపద్యంలో కృతిమ మేధస్సుకు సరియైన సమాధానం మానవ మేధస్సే అని అన్నారు. మానవ మేధస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేస్తే విద్యార్థుకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా




ప్రస్తుత యుగంలో డ్రోన్ టెక్నాలజి బహుళ ప్రయోజనాలను సమకూరుస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అంశంపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూతన ఆవిష్కరణల కోసం ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసామని తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే హ్యకథాన్, ఐడియాథాన్ వంటి పోటీలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. దీనికంతటికి రోజురోజుకి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తాము శిక్షణను ఇవ్వడమే కారణమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మట్లాడుతూ విద్యార్థులు వారి సొంత ఆలోచనలతో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నూతన ఆలోచనలతో ఆరోహన్ 2026 సందర్భంగా ప్రాజెక్ట్ ఎక్స్‌ఫోలను ప్రదర్శించటం కళాశాలకు గర్వకారణమన్నారు. వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ రోబోటెక్నాలజీలో ఈ ఆరోహన్ ప్రారంభ ఉత్సవాలు నిర్వహించడం కళాశాలకు ఉన్న సాంకేతిక సత్తాను తెలియచేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోహన్ 2026 టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా ఇతర కళాశాలల నుండి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని పోటీతత్వాన్ని చాటారన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన చేసారని ఆయన వెల్లడించారు.

**- ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో**

ఆరోహన్ 2026 టెక్నికల్ ఎక్స్‌పో సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 40 ప్రాజెక్టులు అతిధులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల వివరణలో ప్రారంభం నుంచి ఏవిధమైన టెక్నికల్ విధానాన్ని అవలంభించారో వంటి వివరాలు అతిధులు తెలుసుకొని వారిని అభినందించారు. అనంతరం వివిధ ఇంజనీరింగ్ విభాగాలలో జరిగిన సాంకేతిక పోటీలైన కోడ్ డిబగ్గింగ్, సర్క్యూట్రిక్స్, క్విజ్, యంగ్ మేనేజర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు.

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఖమ్మం, యస్.బి.ఐ.టి. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోహన్ టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా క్లాసికల్, వెస్టన్, బ్రేక్ తదితర నృత్యాలు ప్రదర్శించి చూపరులను మైమరింప చేసారు. అదేవిధంగా గ్రూప్ డ్యాన్స్‌లతో కూడా విద్యార్థులను




హోరెత్తించారు. మొత్తం మీద ఆరోహన్ 2026 కార్యక్రమం విద్యార్థుల కేరింతల నడుమ వారికి ఆనందాన్ని ఇస్తూ ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌మల్కాజిగిరి కాంగ్రెస్‌లో కొత్త బృందం

**నియామకాలతో ఉత్సాహం, నాయకుల సత్కారం**



శామీర్ పేట, ఏప్రిల్ 3:మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు చేపట్టడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లా ఉపాధ్యక్షుడిగా వేముల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణ రెడ్డి, ఏనుగు జిలేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఉదండపురం సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా నియమితులైన నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆర్టిఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి కూడా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపెట్ శ్రీనివాస్, తుంగతుర్తి రవి, బొమ్మక్ శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రామస్వామి ముదిరాజ్, అలియా బాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, శివ శంకర్, బత్తుల రాజు గౌడ్, బద్రి హేమంత్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో పంట మార్పిడి పై రైతు ప్రతినిధులతో సదస్సు

**పంట మార్పిడే ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తికి పునాది**

**రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి**

**:ఉప కులపతి అల్దాస్ జానయ్య.**



రాజేంద్రనగర్,ఏప్రిల్03(నేటి శుభోదయ):పంటమార్పిడి ప్రాముఖ్యతని దృష్టిలో ఉంచుకొని రైతు సంఘాల ప్రతినిధులు,అభ్యుదయ రైతులు,శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 04న విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.ప్రస్తుతం వ్యవసాయంలో వస్తున్న మార్పులని దృష్టిలో ఉంచుకుని అధిక దిగుబడి,ఉత్పత్తి అనే విధానంతో పాటు ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తి అనే విధానంతో వ్యవసాయ రంగం ముందుకు వెళ్లాల్సి ఉందని ఈ సందర్భంగా ఉప కులపతి ఒక ప్రకటనలో వివరించారు.ఆరోగ్యకరమైన ఆహారవ్యవస్థకు పునాది పంటల మార్పిడే అని అయన అభిప్రాయ పడ్డారు.అదే విధంగా వివిధ రసాయనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉందని అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.ఈ పంటల మార్పిడిని ప్రోత్సహించడం పై రైతుల అభిప్రాయాలను సేకరించడం కోసమే ఈ సదస్సు నిర్వహిస్తున్నామని జానయ్య తెలిపారు.దీనిలో రైతులు,శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెల్లడించిన సూచనలు,అభిప్రాయాలని క్రోడీకరించి పంట మార్పిడి ప్రోత్సాహానికి ఏ రకమైన విధానాలు రూపొందించాలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.

# దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలను మణికొండ శ్రీశ్రీ బీరప్ప మల్లన్న స్వామి సదనంలో:కురుమ సంఘం చైర్మన్ జైహింద్ రావు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 2(నేటి శుభోదయ):తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలను మణికొండ డివిజన్లో శ్రీ శ్రీ బీరప్ప మల్లన్న స్వామి సదనంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కురుమ సంఘం చైర్మన్ జైహింద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,కోశాధికారి గణేష్,కమిటీ సభ్యులు యాదయ్య,శ్రీరాములు (పెద్ద), బాబు, ముత్యాలు, లక్ష్మణ్, కృష్ణ, ఆంజనేయులు, సదానంద, దశరథ్, కిట్టు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్,సి సి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**కార్పొరేటర్ గద్దె బాబు**



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 03 నేటి శుభోదయ:డివిజన్ అభివృద్ధిలో భాగంగా వివిధ గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్, సిసి రోడ్లు,నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు గుత్తేదారులకు ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ పరిధి బొల్లికుంట,జాన్ పీరిల్ ఆదర్శ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,జాన్ పీరిల్,ఆదర్శ నగర్ లో గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీటి సమస్య ఏర్పడింది.ఈ సమస్యను మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా కుప్పలగుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి ఆదర్శ నగర్ కు భగీరథ వాటర్ వెళ్లేవిదంగా ప్రత్యేక నిధులు మంజూరు చేపించి పైప్ లైన్ ప్రారంభించి వేపించడం జరిగింది.ఇక నుండి ఆదర్శ నగర్ కు భగీరథ వాటర్ సమస్య తిరనుంది అని తెలుపుతూ,బొల్లికుంట లో సి సి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ ఇన్స్పెక్టర్ శ్రావణ్,కాంట్రాక్టర్ సంతోష్ నాయక్,సుమన్,సొల్తీ నరేందర్,ఎస్కేయాకుబ్,జనుపాల హరీష్,సాయి చందు,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని కలిసిన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 03:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది అన్నారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. లేమరు మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి మరియు అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేయడం జరిగింది అనంతరం లేమూరులోని వి6 బండ నవీన్, కుమార్తె అకాల మరణం చెందడం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ సప్న శ్రీనివాస్ యాదవ్,పత్రిక విలేకరులకు తెలియజేశారు

# దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులు

**అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03: తెలంగాణ సయుధ పోరాట తొలి వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి గణ నివాళులు అర్పించారు మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడని దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని,దొడ్డి



కొమురయ్య అమరత్వం అందించిన చైతన్యస్ఫూర్తి మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 ( నేటి శుభోదయ) స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.



## సీసీ కెమెరాలే సాక్ష్యం దొంగతనం

# కేసును ఛేదించిన కంగ్టి పోలీసులు



నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలం పరిధిలో జంమ్గి (కే) హనుమాన్ ఆలయం సమీపంలో రోడ్ పక్కన ఉన్న ఒక ఇంటి లో నిన్న జరిగిన దొంగతనం కేసులో పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేశారు.ఈ కేసులో నిందితురాలు వాడిత్య సౌందర్య (21 సంవత్సరాలు), ఎం.సి నాయక్ కుమార్తె, కంగ్టి మండలం జామగట్టి బి తండాకు చెందినదిగా గుర్తించారు. వివాహం అయినప్పటికీ భర్తతో వేరుగా ఉంటూ జులాయి జీవితం గడుపుతూ తిరుగుతుందని, గతంలో సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో జైలుకు వెళ్లి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత గోవాకు వెళ్లాలనే ఆలోచనతో డబ్బుల కోసం మళ్లీ దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, 01-04-2026 న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో యంపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న యాసం సంతోష్ ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి, బీరువాలో ఉన్న బంగారం మరియు నగదును దొంగిలించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి సీసీటీవీ ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు ఈ రోజు నిందితురాలిని అదుపులోకి తీసుకుని, ఆమె వద్ద నుండి సుమారు 8 తులాలు 5 గ్రాముల బంగారం, రూ.1,10,000 నగదు, ఒక మొబైల్ ఫోన్ మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శుక్రవారం నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి దొంగతనాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించగా, ప్రజలు తమ ఇళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని, దొడ్డి కొమరయ్య ఆశయాలు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మల్గొండ, భీమన్న, నవనాథ్, లక్ష్మణ్, నర్సింలు తదితరులు పాల్గొని గౌరవ నివాళులు అర్పించారు.

## ఆమన్గల్ బ్లాక్ స్థాయిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి

**-ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షుడు దరువుల శంకర్**



నేటి శుభోదయ:తలకొండపల్లి :ఆమనగల్లు బ్లాక్ స్థాయిలో జర్నలిస్టులుగా పని చేస్తున్న వారందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల పరిధిలోని మిఠాయిపల్లి గ్రామంలో సమీకృత భూభారతి పోర్టల్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా భూభారతి పోర్టల్ ప్రారంభించిన అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందించారు.ఆమనగల్ బ్లాక్ స్థాయిలో సుమారు గత10 నుంచి 25 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో విలేకరులుగా 70 మంది వరకు జర్నలిస్టులు పనిచేస్తున్నారని,ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, గత ప్రభుత్వం ఆమనగల్ బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరికీ కోసం కర్తాల్ గ్రామ పరిధిలో గల టోల్గేట్ సమీపంలో ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే సైతం చేయించిందని ప్లాట్లుగా గుర్తించి విలేకరులకు ఇవ్వలేదని,ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు గుర్తించి కర్తల రెవెన్యూ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆమనగల్ బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం సీనియర్ నాయకులు రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దర్వుల శంకర్,జిల్లా కమిటీ సభ్యులు యూ నుస్, జర్నలిస్ట్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, వెంకటేష్, యాదగిరి, మహేష్ ,రాఘవేందర్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

**ఏప్రిల్ 19న ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో మహా కార్యక్రమం..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :మియాపూర్ బాలాజీ నగర్ బస్తి పరిధిలోని మియాపూర్ విలేజ్, ప్రగతి ఎంక్లేవ్, అరబిందో కాలనీ, దత్త సాయి ప్రాంతాల ప్రజల ఐక్యంతో, వచ్చే ఏప్రిల్ 19వ తేదీన ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో "హిందూ సమ్మేళనం" ఘనంగా నిర్వహించేందుకు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు.ఈ మహా కార్యక్రమం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించబడుతుండగా, ప్రాంతీయంగా విశేష ఉత్సాహం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక ప్రముఖులతో కూడిన తాత్కాలిక కమిటీ ఏర్పాటైంది. కమిటీ సభ్యులు..ఎ.రామప్రభూ, బండారు మోహన్ ముదిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, సమ్మెట ప్రసాద్, భాస్కర్ గౌడ్ రాచమల్ల, సతీష్ గౌడ్, శ్రీశైలం ముదిరాజ్, పల్లె మురళి, నడిమిటి కృష్ణ, కేశవ రావు , లోకేష్, రవి కృష్ణ, శ్రీమతి దుర్గ మోహన్, మన్నే నరేందర్ ముదిరాజ్, అమర్ చంద్, బండారి రాఘవేంద్ర, రాజశేఖర్, స్వామి, షెల్లా అశోక్ కుమార్, శ్రీ రెడ్డి, సుబ్బారావు, తాండ్ర రామచందర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, అమ్మర్, పరమేశ్వర్, గోల్కొండ వెంకటేష్ తదితరులు.కార్యక్రమ ముఖ్యాంశాలు: స్వామీజీ,ప్రముఖ వక్తల ఆధ్యాత్మిక ప్రవచనాలు. హనుమాన్ చాలీసా సామూహిక పఠనం సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలలో విజేతలకు బహుమతుల ప్రదానం.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

# పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా పల్లె మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టని హైకోర్టు తీర్పును పున:సమిక్ష చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతున్నది ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు అ అణగారిన వర్గాల నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారు ఈ తీర్పు వలన మరింత ఇబ్బందులకు గురి అవుతారని ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యజమాన్యాలు ఫీజు బకాయిలు రావడంలేదని పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని వారు అన్నారు ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లొ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిఏ ఐ ఎఫ్ డి ఏస్ డిమాండ్ చేస్తుంది. హైకోర్టు తీర్పును పున: సమీక్షింఛి ప్రభుత్వానికి తక్షణమే ఫీజు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని కోరుతుంది.

# చుట్టూ ముట్టు సవై కోట.. సుందరమైన జానంపేట

**ఐక్యతకు ప్రతీక జానంపేట వెంకటేశ్వర ఆలయం..**
**పార్టీలకు అతీతంగా నాయకుల సేవలు భేష్..**
**వేడుకల్లో కనిపించే మతసామరస్యత..**
**అదే ఈ దేవాలయ ప్రత్యేకత..**
**అందరి సహకారంతోనే జానంపేట గుడి బ్రహ్మోత్సవాలు విజయం..**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మీడియా సమావేశం..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03 "చుట్టూ ముట్టు సవైకోట.. సుందరమైన జానంపేట.. అంటూ అప్పట్లో ఇక్కడి ఆధ్యాత్మిక చరిత్ర గురించి పాటలు పాడుకున్నారు.. వర్తమానంలో కూడా పార్టీలకు అతీతంగా నాయకులు, మతాలకు అతీతంగా మానవత్వవాదులు.. జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రత్యేకతను నిలబెడుతూ వస్తున్నారు.. ఒక విధంగా బ్రహ్మోత్సవాల విజయోత్సవానికి కూడా కారణం ఇదే.. అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల విజయవంతం అనంతరం శుక్రవారం భక్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా "బక్కని" మాట్లాడుతూ ఆ రోజుల్లో సవై అంటే హీరో అని అర్థం ఉండేదని, అలాంటి బిరుదు పొందిన పూర్వ రాజు సవై వెంకటరెడ్డి తన తల్లి జానమ్మ పేరిట ఈ ఆలయాన్ని నిర్మించారని గుర్తు చేశారు.షాద్ నగర్ నియోజకవర్గంలో చారిత్రాత్మక ప్రాంతాలకు కూడా పేర్లు పెట్టినట్లు తెలిపారు. సవై వెంకట్ రెడ్డి తల్లి జానమ్మ పేరిట జానంపేట, భార్య కేశమ్మ పేరిట కేశంపేట నిర్మించారని గుర్తు చేశారు. ప్రతి ఏటా ఇక్కడ ఘనంగా వేడుకలు జరుగుతున్నాయని, పార్టీలు ఏవైనా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వచ్చి ఈ కార్యక్రమాలలో పాల్గొని ఐక్యతను చాటుతున్నారని తెలిపారు. ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేని ఆలయంగా ఈ ఆలయం గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గత ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, సి.ప్రతాప్ రెడ్డి తదితరులు ఆలయ ఉత్సవాలకు సహకరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మీడియా సహకారం కూడా మరువలేనిదని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### మతోన్మాదం మంచిది కాదు..


మతం ఏదైనా కావచ్చు, పూజించే దేవుళ్ళు వేరు కావచ్చు.. కానీ ఏ మతాన్ని కూడా తక్కువ చేసి చూడడం సరికాదని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పేర్కొన్నారు. సనాతన ధర్మం భూమి మీద ఉన్న ప్రతి వస్తువును దైవంగా భావించిందని, అందుకే మనం రాయిని, చెట్టును, సకల చరాచర జీవులను కూడా దైవంగా భావించి పూజిస్తామని గుర్తు చేశారు. అశోకుడు, శ్రీరామచంద్రుడు, హరిశ్చంద్రుడు ఆదర్శ పురుషులను అలాంటి వారి మార్గంలో మనం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాముడు పాలించిన రాజ్యంలో కులాలకు, మతాలకు తావు లేదని, ఈ ప్రపంచంలో అందరం సమానమేనని ఆయన స్పష్టం చేశారు. అందరూ కలిసిమెలిసి ఉండాలనే ఆలోచనతోనే గతంలో భక్తతుకారం కాలంలో సత్సంఘాలు ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు.

### ఐక్యతకు నిదర్శనం షాద్ నగర్..

కులమతాల ఐక్యతను తీసుకున్న, రాజకీయ నాయకుల ఐక్యతను తీసుకున్న షాద్ నగర్ ఇందుకు ఆదర్శంగా నిలుస్తుందని గుర్తు చేశారు. ఇప్పుడు ఏ కార్యక్రమం జరిగిన అందరూ తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేస్తారని ఆయన అన్నారు. భక్తులు కూడా అన్ని కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందిస్తుండడం వల్లనే ఆలయం ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. ఆనాటి సవై వెంకట్ రెడ్డి చూపించిన మార్గంలోని ఈరోజుకు మతాలకు అతీతంగా ఇక్కడ ఎలాంటి వివాదాలు లేకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు సహకరించిన పోలీసు శాఖకు, మున్సిపాలిటీ సిబ్బందికి, విద్యుత్ శాఖ అధికారులకు, మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మీడియా ప్రతినిధులకు వేద ఆశీర్వచనాలను అందజేస్తే సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, ఒగ్గు కిషోర్, కానుగు అంతయ్య, నర్సింలు గుప్తా, అంజయ్య, భూపాల్, బాల్ రెడ్డి, యాదయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# అనాథ వృధురాలకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే

**"సాక్షాత్తు ఎమ్మెల్యే కొడుకై వచ్చి కష్టం తీర్చాడు..**
**70 ఏళ్ల వృద్ధురాలికి తక్షణ రేషన్ కార్డు..**
**జూన్ రెండవ తేదీ నుంచి పెన్షన్..**
**ఇందిరమ్మ ఇల్లు మంజూరు**
**సర్వత్ర ప్రశంసలు కురిపిస్తున్న ఎమ్మెల్యే శంకర్ తీరు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03: ఇప్పటిదాకా ఎంతోమంది నాయకులను చూసాం.. ఇదో లెక్క.. తాజాగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను చూస్తున్నాం.. ఇది వేరే లెక్క.. సాధారణంగా ఎమ్మెల్యేలను పనిమీద కలిస్తే పీఏలకు అప్పజెప్పడం.. నాయకులను చూసుకోమనడం.. వాళ్లు మర్చిపోవడం.. వాళ్ల చుట్టూ మనం ప్రదక్షణలు చేయడం.. ఇదీ జరిగే తంతు.. కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కథే వేరు.. తను ఎవరికైనా మాట ఇస్తే పట్టు వదలని విక్రమార్కుడిలా ముందుకు కదిలి అది పూర్తి చేసిన దాకా వదలడు. తాజాగా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామలో జరిగిన సంఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. నందిగామ మండల కేంద్రంలో ఒక లబ్ధిదారు ఇంటి గృహప్రవేశానికి మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెళ్లారు. అక్కడ మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు అక్కమోని లక్ష్మమ్మ ఆయనను కలిశారు. తనకు 70 సంవత్సరాల వయసు ఉందని, ఇప్పటిదాకా రేషన్ కార్డు గాని, ఇల్లు గాని, పెన్షన్ గాని ఏమీ లేవని తన గోడు వెళ్ళబోసుకున్నారు. ముందు వెనక ఎవరూ లేని ఆ వృద్ధురాలిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అప్పటికప్పుడు ఆమెకు తక్షణసాయంగా 5000 రూపాయలు ఇవ్వడంతో పాటు ఎమ్మార్వో కు ఫోన్ చేసి వెంటనే ఆమెకు రేషన్ కార్డు ఇవ్వాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఆమెకు రేషన్ కార్డు వచ్చింది. ఆ కార్డును ఆమెకు అందజేయడంతో పాటు కోటాలో లేకపోయినా అప్పటికప్పుడు మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఆమెకు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. దీనితో వృద్ధురాలు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకుంది. నీకు కన్న కొడుకులా ఎప్పుడు అండగా ఉంటాను. భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఆమెకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ఔదార్యం ప్రస్తుతం అందరి చేత ప్రశంసలు అందుకుంటుంది.

### వృద్ధురాలికి పెన్షన్.. ఇల్లు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వృద్ధురాలికి జూన్ రెండో తేదీ నాటికి పెన్షన్ అందించే ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లును ఆమెకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వాలు, నాయకులు ఉన్నది పేద ప్రజల సంక్షేమం కోసమేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా జనాలకు ఇవ్వకుండా వారి ప్రయోజనాలను గాలికి వదిలేసారని విమర్శించారు. ఇలాంటి వృద్ధులు అవస్థలకు కారణం ఇదేనని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు. లక్ష్మమ్మకు వచ్చే నెల నుంచి పెన్షన్ అందించే బాధ్యత తమదేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవడానికి ఉందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

# మహనీయుల జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**ఈనెల 5న బాబు జగ్జీవన్ రావ్ జయంతి**
**ఈ నెల 14 న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి**
**ఉత్సవాలకు ఉత్సవ కమిటీలు పూర్తి**




వనపర్తి జిల్లా నేటి శుభోదయ :ఈనెల 5 న భారతదేశ ఉప ప్రధానమంత్రి సామాజిక సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి దళిత బాంధవుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు సందర్భంగా వనపర్తి జిల్లా తో పాటు ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల జిల్లా నారాయణపేట జిల్లా, తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఉత్సవాలను నిర్వహించుకునేందుకు ఇప్పటికే మహనీయుల జయంతి ఉత్సవ కమిటీలు పూర్తి బాధ్యతతో అన్ని ఏర్పాట్లు చేశారు. 1908 సంవత్సరం ఏప్రిల్ 5న బీహార్ లో జన్మించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త ఈ భారతదేశానికి మాజీ ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రావు సుదీర్ఘకాలం దేశంలో 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన ఆయన దళితుల ఆత్మ గౌరవం కోసం దళిత వర్గాల అభివృద్ధి కోసం సామాజిక న్యాయానికి జగ్జీవన్ రావ్ ఎంతో కృషి చేశారు. ఆయన జయంతి వేడుకలతో పాటు ఈనెల 14న నవభారత నిర్మాత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని కూడా పురస్కరించుకొని దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 1891 ఏప్రిల్ 14 మధ్యప్రదేశ్ మోము లో ఒక దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ దేశానికి స్వాతంత్రం తర్వాత దేశాన్ని సరైన దిశలో ముందుకు నడిపించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ పాప సాహెబ్ అంబేద్కర్ సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు సంస్కరణలను రూపొందించారు. 1947 ఆగస్టు 29న రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా అంబేద్కర్ నియమితులయ్యారు. దేశంలో కార్మిక చట్టాలకు సంబంధించిన అనేక మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కింది. 1942 సంవత్సరంలో ఎన్టీఆర్ లేబర్ కాన్ఫరెన్స్ నేషన్ లో 7వ నేషన్ లో ఆయన కార్మికుల పని వేళల్లో మార్పు తేవడానికి 12 గంటల పని దినాలను 8 గంటలకు తగ్గించడంలో అంబేద్కర్ ఎంతో కృషి చేశారు. అదేవిధంగా విదేశాలలో ఎకనామిక్స్ లో డాక్టరేట్ పట్టా పొందిన మొట్టమొదటి భారతీయుడుగా ఆయన రికార్డ్ సృష్టించారు. అదేవిధంగా మహిళల కోసం వివాహ వారసత్వ విషయాలలో సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల ఆయన తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. అదేవిధంగా కొలంబియా యూనివర్సిటీలో ఉన్న మూడు సంవత్సరాల కాలంలో అంబేద్కర్ ఆర్థిక శాస్త్రంలో 22 చరిత్రలో 11 సోషియాలజీలో 6 ఫిలాసఫీలో 5 హ్యూమనీటి లో నాలుగు పాలిటిక్స్ లో మూడు ఎలిమెంటరీ ఫ్రెండులో జర్మనీలో ఒక్కొక్కటి చొప్పున కోర్సులను అభ్యసించిన గొప్ప విద్యావేత్తగా ప్రపంచంలోనే మేధావిగా ఎన్నో పట్టాలు పొందిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా వనపర్తి జిల్లాతో పాటు ఇతర జిల్లాలో ఈ వేడుకలను మహనీయుల ఉత్సవ కమిటీ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



# చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యాచరణ

**: మంత్రి కొండా సురేఖ**
**చిన్న వడ్డేపల్లి, ఉర్సు రంగసముద్రం చెరువుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన**
**సిఎం 99 రోజుల ప్రణాళికలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 03 నేటి శుభోదయ :నగరంలోని చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా 13వ డివిజన్ చిన్న వడ్డేపల్లి చెరువు,40వ డివిజన్ ఉర్సు రంగసముద్రం చెరువులలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ఈ పనులు పూర్తయ్యే సరికి చెరువుల పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, పర్యావరణ సంరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతాయని మంత్రి పేర్కొన్నారు.చెరువులను శుభ్రపరచి, ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఉర్సు రంగసముద్రం చెరువు మరియు దేశాయిపేట చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.నగరంలోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జి హనుమకొండ జిల్లా కలెక్టర్, చాహత్ బాజ్‌పాయ్, సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు.ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీల అమలు జరుగుతోందని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రూ.5 లక్షల ఉచిత జీవన బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.టెక్స్‌టైల్ పార్క్ నేపథ్యంలో మహిళలకు కుట్టు యంత్రాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఆర్డీఓలు తహసిల్దార్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## సమస్య ను పరిష్కరించడం పట్ల స్థానికుల హర్షం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి, సాయి కాలనీ ప్రాంతాల్లో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ సమస్యను జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సంబంధిత సిబ్బందిని పంపించారు. పాడైన దీపాలను సరిచేసి, కొత్తవి ఏర్పాటు చేశారు.దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన హరిశంకర్ యాదవ్ కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## బోనకల్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



బోనకల్ , ఏప్రిల్ 03 ::బోనకల్ గ్రామంలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని కాలువలు, నీటి నిల్వలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి శుభ్రపరిచే కార్యక్రమాలను వేగవంతం చేశారు. అంతేకాకుండా, దోమల నివారణ కోసం గ్రామంలో ఫాగింగ్ నిర్వహించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నిల్వ నీటిని తొలగించడం వంటి చర్యలను అమలు చేస్తున్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మంచి స్పందన చూపుతూ, గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరిస్తున్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పిలుపునిచ్చారు.



## ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుళ్ళు వారి స్వంత జిల్లాల్లో పని చేయకూడదు అన్న నిబంధన ను ఎత్తి వేయాలి

**ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియా ముఖంగా విన్నతి**



సంగారెడ్డి ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుళ్ళ సాధారణ బదిలీలలో భాగంగా ఐదురోజుల క్రితం ఎక్సైజ్ శాఖ బదిలీ నిబంధనల ను విడుదల చేసింది.ఈ నిబంధన ల్లోఎక్సైజ్ కానిస్టేబుళు ,, హెడ్ కానిస్టేబుల్లు ఇప్పటి వరకు పనిచేస్తున్న, వారి స్వంత జిల్లాలలో పనిచేయకూడదని 8 (ట) క్లాజ్ ను చేర్చారు. కింది స్థాయి ఉద్యోగుల విషయం లోఇలాంటి నిబంధన విధించడం సరైంది కాదు.ఈ నిబంధన వల్ల సంగారెడ్డి జిల్లాలోని 150 మంది కానిస్టేబుళ్ల కుటుంబాలు,రాష్ట్ర వ్యాప్తంగా 3000 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.రెండు సంవత్సరాల్లో రిటైర్ అయ్యే హెడ్ కానిస్టేబుళ్ళు సైతం ఈ నిబంధన వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. కుటుంబాలకు దూరంగా ఉండటం తో పాటు,వారి పిల్లల చదువుల పై సైతం తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుని మానవతా దృక్పథం తో ఈ 8 (ట) నిబంధను వెంటనే తొలగించాలని,ఈ విషయం లో పునరాలోచించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను మీడియా ముఖంగావిజ్ఞప్తిచేస్తున్నాను.సంగారెడ్డి జిల్లా లో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ళు 150 మంది నా దగ్గర కు వచ్చి నన్ను కలిసి వారి సమస్యను విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళమని వారు నాకు వ్విజ్ఞప్తి చేశారు.సమయాభావం ,అత్యవసర పరిస్థితి ఉన్నందున వెంటనే ఈ సమస్యను పరిశీలించి నిబంధన ను ఎత్తి వేయాలని , ఎవరికి ఇబ్బంది కలగకుండా బదిలీలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి లను మీడియాముఖంగాకోరుతున్న.

## తలకొండపల్లి గ్రామ అభివృద్దే నా లక్ష్యం అంటున్న, శేఖర్ యాదవ్

**-గ్రామంలోని 7వ వార్డులో అండర్ డేనేజ్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి: తలకొండపల్లి గ్రామ పంచాయతీ 7 వార్డు లో అండర్ డ్రైనేజ్ పనులను గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులతో కలిసి దగ్గర ఉండి పనులు చేపిస్తున మన సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,మరియు 12 వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్. పెరుమాళ్ళ నారాయణ, రంగారెడ్డి జిల్లాలోనే తలకొండపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలని లక్ష్యంతో గ్రామ అభివృద్ధికై అహర్నిశలు పనిచేస్తున్నామని మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్‌లో వీరశైవ బసవ భవన్ ప్రారంభం లింగాయత్ సమాజానికి నూతన వేదిక



వికారాబాద్ 03ఏప్రిల్ నేటి శుభోదయ వికారాబాద్ :వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన వీరశైవ బసవ భవన్‌ను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ వీరశైవ బసవ భవన్ నిర్మాణం



లింగాయత్ సమాజానికి ఒక స్థిరమైన ఆధ్యాత్మిక-సామాజిక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. సమాజ ఐక్యతను పెంపొందించడంలో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో, యువతకు మార్గదర్శకత్వం అందించడంలో ఈ భవన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజ సేవకు అంకితభావంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు లింగాయత్ సమాజ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భవన్ నిర్మాణం పూర్తయినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ సమాజ అభివృద్ధికి ఇది ఒక కొత్త అధ్యాయంగా నిలుస్తుందని అభినందనలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవం వికారాబాద్ పట్టణంలో సామాజిక ఐక్యతకు, సంప్రదాయాలకు మరింత బలం చేకూర్చే చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.

## ఐక్యతకు నాంది పలికిన ఆధ్యాత్మిక వేడుకలు

**: రవీందర్ యాదవ్**

**భక్తుల రద్దీతో నిండిన ఆలయ ప్రాంగణం**



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు గ్రామ పెద్దలు, భక్తులు సంప్రదాయబద్ధంగా పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయి, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రత్యేకంగా నిర్వహించిన పూజలు, హారతులు, భజనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ..గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఐక్యత, సాంప్రదాయ విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. మన పూర్వీకుల ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచులు వేణుగోపాల్, రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, సురేందర్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, నరేష్, దశరథ, జమాల్ ఖాన్, సాజిద్, వినోద్, నిరంజన్, శ్రీశైలం, ఉదయ్ గౌడ్, శ్రీనివాస్, బాలు, రాజేష్, వెంకటేష్, శ్రీను తదితరులు, మండల బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చీలపల్లిలో ఈద్గా నిర్మాణానికి భూమి పూజ

**శంకస్థాపన చేసిన రసూల్ పటేల్**



మునిపల్లి ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి :మునిపల్లి మండలం చీలపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా నిర్మాణానికి మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ శంకస్థాపన చేశారు. శుక్రవారం గ్రామస్థులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో ఈద్గా లేకపోవడంతో ప్రతి ఏటా రంజాన్, బక్రీద్ పండగ నమాజ్ లు మస్జీద్ లలో జరుపుకునే వారమని, దీంతో స్థలం సరిపడక ఇబ్బందులు పడేవారమని దాతల దృష్టికి తీసుకువచ్చారు. దాతలు ముందుకు వచ్చి ఈద్గా నిర్మాణానికి సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హాజీ హఫీజ్ సహబ్, మౌలాన రఫీఖ్, అఫ్సార్,ముస్లింమైనారిటీలు పాల్గొన్నారు.

## వెంకటపూర్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా సర్పంచ్ కృషి

**-వెంకటాపూర్ నుండి అమరా నాయక్ తండ (మాడ గడ్డ తండా)వరకు**

**ఇరువైపులా కంపచెట్లు తొలగింపు**



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి లో భాగంగా వెంకటాపూర్ నుండి అమరా నాయక్ తండ (మాడ గడ్డ తండా)వరకు ఇరువైపులా కంపచెట్లు ఉండడంవల్ల గ్రామ సర్పంచ్ పుష్పమ్మ అంజిరెడ్డి అధ్యక్షతన డోజర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు ముళ్లపొదలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మల్లేష్ గ్రామ యువకులు హరీష్ శివ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ సంఘం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**




(నేటిశుభోదయ) ఏప్రిల్ 03.:భీమ్ గల్ పట్టణంలోని సేవలాల్ సంఘం అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామం చలి వేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా భీమ్ గల్ మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి మరియు సేవలాల్ సంఘ వ్యవస్థాపకులు బోడ అరుణ్ నాయక్, మండల అధ్యక్షులు బాదావత్ భూషణ్ నాయక్ , భూక్య లింబాద్రి , గుగులోత్ సురేష్, బాదవత్ లింబాద్రి, భూక్య నాగార్జున్ తదితరులు పాల్గొని ప్రారంభించారు. వారు మాట్లడుతు యువకులు యువకులు ఇలాంటి మంచి సామజిక సేవ కార్యక్రమల్లో ముందుండలని కోరుతు యువత సన్మార్గంలో పయనించాలని సేవలాల్ సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతు వారిని అభినందించారు.

## రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

**రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందింది**

**కాచిగూడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03: షాద్నగర్ పరిధిలోని రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధిరాలు మృతి చెందింది కాచిగూడ రైల్వే పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఈ విధముగా ఉన్నాయి ఫరూక్ నగర్ మండలం చిలుక మరి రైల్వే గేటు వద్ద వృద్ధురాలు శుక్రవారం ఉదయం 5:40 నిమిషాలకు రైలు వస్తుందని గమనించకుండా పట్టాలు దాటుతుండగా రైలుని గమనించకుండా దాటేందుకు ప్రయత్నించింది అదే సమయంలో తిరుపతి నుండి కాచిగూడ వెళుతున్న వెంకటాద్రి ఎక్స్ప్రెస్ రైలు వృద్ధిరాలని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది మృతి చెందిన మృతిరాలు ఆకుపచ్చని రంగు చీర జాకెట్ ధరించి ఉన్నది అని తెలిపారు షాద్నగర్ రైల్వే స్టేషన్ మాస్టర్ అభిషేక్ కుమార్ ఫిర్యాదు మేరకు కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు శవ పరీక్ష కొరకు షాద్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించినారు దర్యాప్తు చేస్తున్నారు మృతి చెందిన వృద్ధిరాలు వివరాలు తెలిసినవారు 9848090426 ఈ నెంబర్ కి తెలుపవలసిందిగా రైల్వే పోలీసులకు సంప్రదించగలరు

## అంగరంగ వైభవంగా వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం

**తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయం పరిసరాలు భక్తి శ్రద్ధలతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు సాంప్రదాయాలను కాపాడటానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ వేడుకలో త్రిప్పిశెట్టి సుదర్శన్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, కర్నెకోట వంశానికి చెందిన భక్త బృందం, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్**



వికారాబాద్ 03ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, తెలంగాణ హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పు పేద విద్యార్థుల భవిష్యత్తుకు అనుకూలంగా లేదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం హామీలతో ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను చేర్చుకున్నప్పటికీ, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు విద్యార్థులపై ఫీజుల భారం పడుతున్నదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, ప్రైవేటు కళాశాలలు ఫీజులు రాకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇది పేద విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి సమస్యకు పరిష్కారం చూపాలని, హైకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

## కొంపలు ముంచుతున్న ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ యువతకు పోలీసుల కఠిన హెచ్చరిక

**బెట్టింగ్ బానిసలపై పోలీసుల కఠిన దాడిఉ ఇక ఆట ఆగాల్సిందే!**

**మత్తుబెట్టింగ్ మాఫియా దెబ్బకు యువత నాశనండ సిఐ వార్నింగ్!**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03:నందిగామ మండలంలో యువతను పాడు చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్, మత్తు పదార్థాలపై పోలీసులు కఠినంగా స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో నందిగామ సిఐ ప్రసాద్ యువతకు గట్టి హెచ్చరిక జారీ చేశారు."యువత మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్లకు పూర్తిగా దూరంగా ఉండాలి. ప్రాణాలు కోల్పోవడం వల్ల ఎలాంటి లాభం లేదు. బతికి బాట కడితే మంచి నాయకులు, ఇంజనీర్లు, ఉద్యోగులు కావచ్చు" అని సూచించారు.రేపటినుంచి నందిగామ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, బెట్టింగ్ గేమ్స్ ఆడే యువతపై కఠినంగా నిఘా పెట్టనున్నట్లు తెలిపారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై కచ్చితంగా పర్యవేక్షణ ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.రాత్రి 9 గంటల తర్వాత అనవసరంగా బయట తిరిగే యువతపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో రాష్ డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.ఇటీవలి కాలంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో యువత బెట్టింగ్, మత్తు వ్యసనాలకు బానిసై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని సిఐ ప్రసాద్ హెచ్చరించారు.


## నార్సింగి బృందావన్ కాలనీలో భూ కబ్జాదారుల అరెస్ట్

**నకిలీ పత్రాలతో మోసపోవద్దని పోలీసుల హెచ్చరిక.**

రాజేంద్ర నగర్,ఏప్రిల్ 3(నేటి శుభోదయ):భూములకు సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేసిన నార్సింగ్ పోలీసులు.పూర్తి వివరాల్లోకి వెళ్తే..రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం,నార్సింగి పరిధిలోని బృందావన్ కాలనీలో భూములకు సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.ఈ వ్యవహారంలో కీలక నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.బృందావన్ కాలనీలోని భూములకు సంబంధించి అర్బన్ ల్యాండ్ సీలింగ్ అథారిటీ,దివంగత పి.వి.కుటుంబరావు వారసుల మధ్య హైకోర్టులో సివిల్ వివాదాలు పెండింగ్‌లో ఉన్నాయి.ఈ అనిశ్చితిని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యక్తులు,ఖాళీగా ఉన్న భూములపై కన్నేశారు.1960,1970 దశాబ్దాల్లోనే ఈ భూములను పి.వి.కుటుంబరావు కుటుంబ సభ్యులు విక్రయించినట్లుగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి, బ్రోకర్ల ద్వారా అమాయక ప్రజలకు విక్రయిస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.తాజాగా,సర్వే నెంబర్ 146లోని ప్లాట్ నెంబర్ 30,31,32,33లకు చెందిన సుమారు 2000 గజాల భూమిని,దివంగత అన్నపూర్ణమ్మ గారు కూర రంగారెడ్డి అనే వ్యక్తికి అమ్మినట్లు ఫోర్జరీ పత్రాలు తయారు చేశారు.నిన్న (ఏప్రిల్ 02) ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించగా,బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు.నకిలీ పత్రాల తయారీలో ప్రధాన పాత్ర పోషించిన కూర సమ్మోహన్ రెడ్డి,రాజేంద్ర చారిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ ముఠాలో ఉన్న మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.పోలీసుల రికార్డుల్లో కేసులుఈ ప్రాంతంలో జరుగుతున్న భూ అక్రమాలపై ఇప్పటివరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 20 కేసులు నమోదయ్యాయి.ఈ కేసులకు సంబంధించి సుమారు 30 మంది నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు అధికారులు వెల్లడించారు.ప్రజలకు పోలీసుల సూచనలు భూముల కొనుగోలు విషయంలో ప్రజలు మోసపోకుండా ఉండాలని నార్సింగి పోలీసులు ఈ క్రింది సూచనలు జారీ చేశారు.న్యాయ సలహా తప్పనిసరి..బృందావన్ కాలనీలో భూములు కొనేముందు పత్రాలను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి,నిపుణులైన లాయర్ల ద్వారా న్యాయ సలహా తీసుకోవాలి.లింక్ డాక్యుమెంట్ల పరిశీలన..కేవలం ప్రస్తుత రిజిస్ట్రేషన్ పత్రాలే కాకుండా,పూర్వపు లావాదేవీలకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లను తనిఖీ చేయాలి.రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను సంప్రదించి అవి అసలైనవా కాదా అని నిర్ధారించుకోవాలి.పాత పత్రాలపై అప్రమత్తత..1960-70 కాలం నాటి పాత తేదీలతో ఉన్న డాక్యుమెంట్లు చూపినా లేదా మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకే భూమి ఇస్తామన్నా అనుమానించాలి.ఫిర్యాదు చేయండి..ఎవరైనా నకిలీ డాక్యుమెంట్లతో మిమ్మల్ని మోసం చేసినా లేదా అటువంటి పత్రాలు మీ దృష్టికి వచ్చినా వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారం అందించాలని కోరడమైనది."భూ వివాదాలు కోర్టులో ఉన్న సమయంలో ఇటువంటి నకిలీ పత్రాల సృష్టికర్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.చట్టవిరుద్ధంగా భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నార్సింగి పోలీసులు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**. బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి**



పెద్దపల్లి, ఏప్రిల్ -03, నేటి శుభోదయ:దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు , జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## ఆరెంద హై స్కూల్‌లో సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గురువులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు**




మంథని రూరల్ , ఏప్రిల్ 03,నేటి శుభోదయ:మంథని మండలం ఆరెంద హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. 2023-24 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు చాలా కాలం తరువాత ఒకే వేదికపై కలుసుకుని పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులు, స్నేహితులతో గడిపిన అనుభవాలను పంచుకుంటూ కార్యక్రమాన్ని ఆత్మీయంగా జరిపారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మానం నిర్వహించారు. గురువుల పట్ల కృతజ్ఞతను తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, డాన్స్‌లతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. అప్పటి ప్రధానోపాధ్యాయుడు కానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని కష్టపడి చదివితే మంచి భవిష్యత్ సాధించవచ్చని తెలిపారు. సమాజంలో గుర్తింపు పొందే స్థాయికి ఎదగాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గురువుల మార్గదర్శకతను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, హన్మంతరావు, చారి, విజయ్, మల్లన్న (సీఆర్‌పీ)తో పాటు పూర్వ విద్యార్థులు శివాజీ, రాంచరణ్, అంజి, మనీష్, అభి, సిరి, ఐశ్వర్య, వైష్ణవి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## యేసయ్య సిలువ త్యాగానికి స్మరణదినం

**మాజీ వార్డ్ సభ్యుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్విన్ రెడ్డి**

**భక్తిగీతాలతో ఏసుక్రీస్తు ఆరాధన దైవ సందేశం వినిపించిన ఫాదర్లు**

**సిలువతో వీధుల్లో ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఫాతిమాపూర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 03 :క్రైస్తవులు ఈ రోజును యేసుక్రీస్తు సిలువలో మరణించిన రోజుగా గుర్తుచేసుకుంటూ,ఆయనకు ఆరాధనలు నిర్వహిస్తుంటారని మాజీ వార్డ్ సభ్యుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్విన్ రెడ్డి అన్నారు.శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సొల్మాన్ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఉదయం 7.గంటలకు శిలువ ఊరేగింపులో మాజీ వార్డ్ సభ్యుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్విన్ రెడ్డి పాల్గొన్నారు.ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు.శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ రోజున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈరోజు ప్రత్యేకత అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు దిలీప్ రెడ్డి,లుర్ద్దా రెడ్డి,మర్రెడ్డి,యగా రెడ్డి,సుధాకర్ రెడ్డి,జోసఫ్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి,సామ్సన్ రెడ్డి,బాల్రెడ్డి,ఇన్నారెడ్డి, ప్రతాపరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బెతేస్థ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

**-మానవాళి పాప ప్రక్షాళన కోసం ప్రాణాన్ని విడిచి మరణాన్ని ఓడించిన క్రీస్తు :**

**సంఘ కాపరి సిహెచ్ రాజు వరంగల్**



ప్రతినిధి : ఏప్రిల్ 03 నేటి శుభోదయ:లోకానికి శాంతి దూతగా వచ్చిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు దేవాలయ రక్షకులు గెత్సేమనే తోటలోని అతని అనుచరుడు యూదా ఇస్కరియోతు కుట్ర ద్వారా ఖైదు చెయ్యబడినట్టు సువార్త తెలియజేస్తుందని బెతెస్థ బాప్టిస్ట్ చర్చి లోతుకుంట సంఘ కాపరి రాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కాశిబుగ్గ ఎల్బీనగర్,లోతుకుంట బెతెస్థ బాప్టిస్ట్ చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే (శుభశుక్రవారం ) కావడంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాటల ద్వారా దేవుని మహిమ పరిచిన అనంతరం యేసయ్య సిలువలో పలికిన ఏడు మాటలను సంఘస్తులు అందరి చేత చదివించారు. సిలువను గురించిన వాక్యాన్ని యేసయ్య రక్తం ద్వారానే మానవునికి పవిత్రత చేకూరుతుందని ఏడు మాటలు ద్వారా సమస్త మానవాళికి ఎంతో ప్రాముఖ్యత దాగి ఉందని తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రిస్టియన్లు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా



పాస్టర్ మాట్లాడుతూ సమస్త మానవాళికి మంచి చేయాలనే తలంపుతో శిలువ అయిన త్యాగమూర్తి ఏసు పరలోక యాత్రను గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారని పేర్కొన్నారు. శాంతి మార్గంలో అందరూ పయనించాలని సూచించారు.ఈ వేడుకలలో తూడి రవీందర్, దౌడు సంపత్,పెండెల శ్రీనివాస్,గణిపాక అనిల్, కొమ్ముల ప్రదీప్,కొడముంజల శేఖర్, సిహెచ్ బోయాజు, కె. విజయ్. జె, అనిల్,ఐ.చంద్రమౌళి,కె ప్రవీణ్,స్త్రీలు యవనస్తులు, సండే స్కూల్ పిల్లలు, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

**ఏప్రిల్ నెలాఖరు నాటికి అయ్య గారి చెరువు**

**- మోడలింగ్ పనుల్లో 50 శాతం పూర్తి చేయాలి**



పెద్దపల్లి,ఏప్రిల్ - 03, నేటి శుభోదయ:మంథని ముత్తారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను, మంథని పట్టణం లోని అయ్యగారి చెరువు రీ మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంథని



మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీ-మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువు పునర్నిర్మాణ పనులను వచ్చే సోమవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతిపాదిత పనుల్లో కనీసం 50 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. '

# మంథని ప్రాంత ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం

**40 ఏండ్లుగామాకుటుంబానికి మీరు సేవే చేసే అవకాశం కల్పించడం మా అదృష్టం**

**. ముత్తారంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు**



మంథని, ఏప్రిల్ 03, నేటి శుభోదయ:మంథని నియోజక వర్గ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని, 40ఏండ్లుగా మా కుటుంబానికి మీరు సేవే చేసే అవకాశం కల్పించడం మా అదృష్టమని ముత్తారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు స్మారకర్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ముత్తారం జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి తో కలిసి శ్రీనుబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి శ్రీపాదరావు ఆశయాలను కొనసాగించేందుకు మంథని ప్రాంత ప్రజలకు నిత్యం సేవ చేయడమే తమ కుటుంబ బాధ్యత అని, బాధలో ఉన్నవారు తమకు ఫోన్ చేస్తే మేము బాధ్యతగా వారికి సేవలు అందించడం మా బాధ్యత అని శ్రీనుబాబు తెలిపారు. పెద్దపల్లి డిసిపి, గోదావరిఖని ఏసిపి, ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి సదానందం, బాలాజీ, జగన్ మోహన్ రావు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కృషి చేశారని కొనియాడారు. వారి సహకారంతోనే పేద ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి ఆపరేషన్ చేయబడునని, నాణ్యమైన కండ్ల అద్దాలు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. ఈ ఉచిత క్యాంపు శనివారం కూడా కొనసాగుతుందని మండలంలోని ప్రతి ఒక్కరు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**బీదవారికి ఉచిత సేవలు అందిస్తున్న పుష్పగిరి వైద్య బృందానికి అభినందనలు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు స్మారకర్థం గ్రామీణ ప్రాంతాల్లోని బీదవారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పుష్పగిరి వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు తెలిపారు. ముత్తారంలో ఉచిత వైద్య కంటి శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ శిబిరానికి మొదటి రోజు భారీ స్పందన వచ్చింది దాదాపు 1000 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డిఎంహెచ్ ఎం ప్రమోద్ కుమార్, ఏసిపి రమేష్, సిఐలు రాజు గౌడ్, ప్రసాద్ రావు, ఎస్ఐలు రవికుమార్, శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా సందెనవేన మహేందర్ యాదవ్ తో పాటు పుష్పగిరి వైద్య సిబ్బంది, ప్రదీప్, వేణు బృందం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లు అంతటి అన్నయ్య గౌడ్, కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, ఉపాధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు తూటి



రఫీ, బుచ్చం రావు, సుదాటి సంపత్ రావు, నూనెటి కృష్ణ యాదవ్, తాటిపాముల శంకర్, డాక్టర్ చారి, కోల విజయ్ గౌడ్, మండలంలోని సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్ల చేష్టాలతో అన్ని ఇబ్బందులే

ఖమ్మం, నేటి శుభోదయ ::: కొందరి పిల్లల చేష్టల వల్ల పెద్దలకు, అపార్ట్మెంట్ వాసులకు కాలనీ వాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అపార్ట్మెంట్లను లోపల క్రికెట్ ఫుట్ బాల్ వంటి క్రీడలు ఆడటం వల్ల కార్లకు, ఏసీలకు, టీవీ యాంటీ లతోపాటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ఈ విషయంలో తల్లిదండ్రులు అశ్రద్ధతో పాటు అపార్ట్మెంట్ కమిటీ వారు పట్టించుకోకపోవడంతో జటిలమయ్యే ప్రమాదం ఉంది. అపార్ట్మెంట్ వాసులు తమ కెందుకులే మిన్నకుండటం వల్ల మరి పెట్రెగి పోతున్నారు. ఘర్షణలు జరిగే ఆస్కారం ఉందని తమకు ఎందుకు అని పట్టించుకోవట్లేదు చాలామంది. ప్రమాదం వాటిలకముందే దీని నివారించాల్సిన అవసరం ఉంది. మరో కోణంలో చూస్తే ప్రధాన రహదారులపై క్రికెట్ బ్యాట్మెంటన్ ఆడుతూ వచ్చి పోయే వారికి ఆటంకాలు ఏర్పడుతున్నారు. ముఖ్యంగా రోడ్లపై పోయే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటువంటి వాటిపై కాలనీవాసులు పోలీస్ శాఖ సంబంధిత వారు కౌన్సిలర్లు శ్రద్ధ తీసుకొని ఇటువంటి జరగకుండా రోడ్లపై ఆటలను నిషేధించాల్సిన అవసరం ఉంది మరి.

## పట్టణకేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**




(నేటిశుభోదయ)ఏప్రిల్ 03.:భీమ్ గల్ పట్టణకేంద్రంలో శుక్రవారం సాయంత్రం సమయంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మొర్రి ప్రణవి(22) అనే యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలుపడం జరిగింది. ఆమె డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటుండగా, గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యల కారణంగా జీవితం మీద మనస్థాపం చెంది, శుక్రవారం దాదాపు సమయం సాయంత్రం 5.30 గంటలకు, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకోగా, ఆమె తల్లి, అక్క చూసి ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందింది. అని ఆమె తండ్రి మొర్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో**

## ఎట్టకేలకు ఎస్ ఆర్ ఎస్ పి పేజ్

**-2 లో 29ఆర్,7ఆర్,2ఆర్ కాలువ పనులకు మోక్షం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కూసుమంచి గ్రామపంచాయతీ పరిధిలోని పాలేరు చెరువు పక్కనే ఉన్న కూసుమంచి గ్రామంలో చెరువు, కుంటలకు ఎగువ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగునీరుకు అవస్థలు పడుతూ గతంలో ఎంతోమందికి విన్నవించుకున్న పట్టించుకోని సందర్భంలో స్థానిక శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎస్ ఆర్ ఎస్ పి పేజ్ -2 లో 29ఆర్, 7 ఆర్, 2 ఆర్ కాలువ పరిసర ప్రాంత రైతులు విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడంతో శుక్రవారం కూసుమంచి గురవాయిగూడెం ఎక్స్ రోడ్డు వద్ద గత మూడు రోజులుగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కాలువ ద్వారా కూసుమంచి గ్రామంతో పాటు గురువాయిగూడెం, పాలేరు, నానుతండ వరకు సాగునీరు అందుతుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మేము ఎంతో రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, కూసుమంచి గ్రామస్తులు.

## ఘనంగా సర్పంచ్ దాసరి మల్లేష్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్, సర్పంచులు**



నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ దాసరి మల్లేష్ జన్మదినోత్సవం సందర్భంగా తలకొండ పల్లి మండలం సర్పంచుల సంగం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.జంగారెడ్డి పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అన్ని మా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసిన తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుల్ల సుధాకర్ ముదిరాజ్,నాయకులు వానరాసివెంకటేష్, వట్టెల శ్రీశైలం యాదవ్, బాలస్వామి తిరుమని శ్రీను గౌడ్,రాజు,శేఖర్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగులకు వెన్నంటి ఉంటాం




హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ సెంట్రల్ యూనియన్ స్టేట్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని సంస్థ స్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్ ఫరూక్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ నైముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లైబ్రరీ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ హాజరై మైనారిటీ ఉద్యోగుల సంక్షేమానికి సంఘం చేస్తున్న సేవలను అభినందించారు. అలాగే తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న మైనారిటీ ఉద్యోగులు ఐక్యంగా ఉండటం అత్యంత అవసరమని, ఐక్యతతోనే ఉద్యోగుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మైనారిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ




అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీలో సభ్యత్వం తీసుకుని, సంఘబలం పెంపొందించుకోవాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా సంఘం గౌరవ సలహాదారులు మహమ్మద్ సలీం, జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అస్లాం ఖాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఏ జిల్లాని, అసోసియేట్ ప్రెసిడెంట్ యాహు పాషా, వైస్ ప్రెసిడెంట్లు ఎం.ఏ గఫూర్, షేక్ సమద్, జాయింట్ సెక్రటరీ ఎస్.కే జానీమియా తదితరులు పాల్గొన్నారు.సంస్థ అభివృద్ధి, మైనారిటీ ఉద్యోగుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు మరింత బలోపేత చర్యలు చేపట్టాలని, రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని విస్తరించాలని నిర్ణయించారు.

## శ్రీశైలంలో నూతన సూట్ ప్రారంభించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్





నారాయణఖేడ్ ఏప్రిల్ 3 నేటి శుభోదయ ప్రతినిధి:శ్రీశైలం పాతాళ గంగ రోడ్డులోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన సౌకర్యవంతమైన ఘాట్‌ను శుక్రవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఘనంగా ప్రారంభించారు. భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఆశ్రమ నిర్వాహకులు ఈ నిర్మాణాన్ని చేపట్టగా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...శ్రీశైలం వంటి పవిత్ర క్షేత్రంలో భక్తులకు సౌకర్యాలు విస్తరించడం ఎంతో అవసరమని, ఆశ్రమం చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం శ్రీ అవధూత గిరి మహారాజ్ బర్దిపూర్ ఆశ్రమం తరపున ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్‌ను ఘనంగా సన్మానించి, శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సునీత హనుమంతరావు పాటిల్ దంపతులు కూడా పాల్గొని ఆశ్రమ కార్యకలాపాలకు తమ మద్దతు తెలియజేశారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## ఏసుక్రీస్తు త్యాగాల జ్ఞాపకమే గుడ్ ఫ్రైడే.



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను వివిధ చర్చలలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.మానవాళి పాపాల కోసం ఏసుక్రీస్తు సిలువ పై బలిదానం చేసిన రోజుగా భావిస్తూ గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటామ ని




పాస్టర్లు తెలిపారు. వివిధ చర్చిలలో శిలువ యాత్రలు ,శాంతి ర్యాలీలు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాస్టర్లు మాట్లాడుతూ... ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా నిలిచిన గుడ్ ఫ్రైడే ను జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఏసుక్రీస్తు నేర్పిన సేవలు ప్రేమ, శాంతి ,కరుణ సందేశాలతో కూడిన మాటలను ప్రతి ఒక్కరూ పాటించి మంచి మార్గంలో నడుచుకోవచ్చని , అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

### జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్




పెద్దపల్లి, ఏప్రిల్-03, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయిస్తామని చెప్పే ఏజెంట్ల ను నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.ఏ బిల్లులు జిల్లా స్థాయిలో మంజూరు కావు అనే విషయాన్ని గమనించాలి. ఎవరికో డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా నిరుద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా ఉద్యోగాలు పెట్టిస్తామంటే నమ్మవద్దు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు వారధి సొసైటీ ద్వారానే జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆధ్వర్యంలో భర్తీ చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంలో ఉద్యోగ ఆశావహులు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల వారధి ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఏవైనా ఉద్యోగ అవకాశాలు వుంటే వారికి ఇన్ఫర్మేషన్ అందచేయబడుతుంది. అదే విధంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించడానికి వైద్యులు, మిగతా సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శీర్షిక: మనసు ఎక్కడ పోయింది

**మంజుల పత్తిపాటి**


పొద్దున్నే మోగింది అలారం
కానీ లేచేది మనసు కాదు,
ఫోన్ స్క్రీన్ వెలుగే ముందుగా
కళ్లలో ఉదయాన్ని నింపుతోంది
వేల కాంటాక్టులు ఫోన్‌లో ఉన్నా
ఒక మనసు మాత్రం కాల్ చేయదు
"ఎలా ఉన్నావు" అని అడిగే
ఆ ఆత్మీయ స్వరం మాయమైంది
ఇంటి గోడలు పెరిగాయి,
కానీ గది నవ్వులు తగ్గాయి
డైనింగ్ టేబుల్ పెద్దదైంది,
కానీ కలిసి తినే మనుషులు
చిన్నబద్దారు
సెల్ఫీలు వేలకొద్దీ,
కానీ సంతోషం ఒక్కటే లేదు
సోషల్ మీడియాలో చిరునవ్వు,
జీవితంలో మాత్రం నిశ్శబ్దం
బ్యాంక్ బ్యాలెన్స్ పెరుగుతోంది,
కానీ నిద్ర తగ్గుతోంది
పదవులు ఎక్కుతున్నాం,
కానీ శాంతి దిగిపోతోంది
ఒక రోజు
అద్దంలో మనమే మనల్ని అడిగాం
"ఇంత పరుగెత్తింది ఎవరి కోసం"
జవాబు రాకపోయినా,
కళ్లలో నీళ్లు వచ్చాయి
ఆ రోజు తెలిసింది
డబ్బు జీవితం కాదు
మనుషులే జీవితం
మనసే నిజమైన సంపద




రచన మంజుల పత్తిపాటి( కవయిత్రి) మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## ప్రజలందరూ బాగుండాలని శ్రీనూకాంబిక అమ్మవారి కి, సుందిళ్లశ్రీ లక్ష్మీనృసింహస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అంతర్గం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ – ఉమాదేవి దంపతులు

పెద్దపల్లి,ఏప్రిల్ 0 3, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ని, సుందిళ్ల లక్ష్మీ నృసింహ స్వామిని అంతర్గాం తహ శీల్దార్



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ -ఉమాదేవి ద ం ప తు ల ు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు రవీందర్ పటేల్ మాట్లాడుతూ నేను ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడ ఉన్నటువంటి ప్రజలే నా కుటుంబం అనుకోని అక్కడి ప్రజల కోసం మా దంపతులం తప్పకుండా పూజలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే శ్రీ నూకాంబిక అమ్మవారి ని, సుందిళ్ల లక్ష్మి నృసింహ స్వామి వారిని దర్శించుకొని వారి అనుగ్రహంతో మండలంలోని, జిల్లాలోని ప్రజలు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలు కలిగేలా ఆ దేవానదేవతలు వీరందరిపై



అనుగ్రహం ఆశీస్సులు ఇవ్వాలని నూకాంబిక అమ్మవారిని, సుందిళ్ల శ్రీలక్ష్మీ నృసింహ స్వామిని వేడుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అటువంటి స్థానిక వాస్తవం రిపోర్టర్ కందుగుల సంతోష -కుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆ దంపతులను మా దంపతులం తూము రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులం వారికి నూతన వస్త్రాలను సమర్పించి ఆ దంపతులను ఆశీర్వదించడం జరిగిందని, పుణ్య దంపతులైన తూము రవీందర్ పటేల్ వారి సతీమణి ఉమాదేవి అంతర్గం తహశీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌర అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహశీల్దార్ ,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులు, స్థానిక సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, పూజారి పేరం బుదురు రామాచార్యులు, స్థానిక ప్రజలు, యువకులు, శ్రేయోభిలాషులు,పాల్గొన్నారుద

# కాంగ్రెస్ విధానాలతోనే బిజెపి ఎదిగింది

### కేరళం ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ ఘన విజయం సాధిస్తుందనే విశ్వాసం ఉంది

### హిందూస్తాన్ టైమ్స్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎంఎ బేబీ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ఆర్థిక విధానాలే బిజెపి ఎదుగుదలకు దారి తీశాయని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ విమర్శించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ ఘన విజయం సాధిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. హిందూస్తాన్ టైమ్స్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎంఎ బేబీ ఈ విషయాల్ని తెలిపారు. సంఘ్ పరివార్‌కు వ్యతిరేకంగా వామపక్షాలు కొనసాగిస్తున్న పోరాటం గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ పూర్తి పాఠం.

ప్రశ్న : 1977 తరువాత తొలిసారిగా సిపిఎం కి రాష్ట్ర ప్రభుత్వాలు లేకుండా ఉండే పరిస్థితి ఉందా

జవాబు : నిజానికి 1977 తరువాత తొలిసారిగా కేరళలో వరసగా మూడోసారి కూడా సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ఉంది. పినరయి విజయన్ ప్రభుత్వం కేరళవ్యాప్తంగా తీవ్ర పేదరికాన్ని నిర్మూలించింది. దేశంలో అలా చేసిన ఏకైక ప్రభుత్వం ఇదే. మా సంక్షేమ చర్యలు, మానవాభివృద్ధిలో మా టాప్ ర్యాంక్‌లను నీతి ఆయోగ్ కూడా గుర్తించింది.విద్య, ఆరోగ్యం, రోడ్లు, వంతెనలు, ఓడరేవులు, విమానాశ్ర యాలు, ఐటి హబ్‌లు, అంతర్గత జలమార్గాలు వంటి రంగాల్లో లక్షల కోట్ల రూపాయిల విలువైన మౌలిక సదుపాయాలు అభివృద్ధిని అమలు చేయడం జరిగింది లేదా పూర్తి చేస్తున్నారు. అమర్త్యసేన్, రోమిలా థాపర్ వంటి మేధావులు ఎల్‌డిఎఫ్ హయాంలో ఎలాంటి మత ఘర్షణలు, రక్తపాతం జరగలేదని పేర్కొన్నారు. ఎల్‌డిఎఫ్ ఓటమి అనే మీ అంచనాను తీవ్రంగా తీసుకోకూడదు.

ప్రశ్న : రాహుల్‌గాంధీ మిమ్మల్ని బిజెపి బి టీమ్ అనే వ్యాఖ్యలు గురించి.

జవాబు : సిపిఎంను బిజెపికి బి టీమ్ అని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించడం ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు తగని ప్రవర్తన. ఎన్నికలు జరగనున్న అస్సాంతో సహా అనేక రాష్ట్రాల్లోని బిజెపిలో మాజీ కాంగ్రెస్ టాప్ నాయకులు కీలక పదవుల్లో ఉన్నారు. దీన్ని ప్రస్తావిస్తూ నా స్నేహితుడు ఒకరు కాంగ్రెస్‌ను బిజెపికి ఒక పోషణ సంస్థగా అభివర్ణించారు. కాంగ్రెస్ ఆర్థిక విధానాలే బిజెపి ఎదుగుదలకు మార్గం సుగమం చేశాయి. ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల విషయంలో ఎవరు 'ఎ టీమ్', ఎవరు 'బి టీమ్' అనేదే కాంగ్రెస్, బిజెపి మధ్య ఉన్న ఏకైక వివాదం. పరిస్థితి ఇలా ఉన్నా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నయా-ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కాంగ్రెస్ తన వంతు సహకారం అందించాలి.

ప్రశ్న : కేరళలో బిజెపి బలం పుంజుకుందా

జవాబు : ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం బిజెపితో ఎన్నడూ రాజీపడలేదు. మేము సంఘ్ పరివార్, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక, సైద్ధాంతిక, సాంస్కృతిక, సంస్థాగత స్థాయిలో సుదీర్ఘ పోరాటం చేస్తూనే ఉన్నాము. అయితే అక్కడక్కడా బిజెపి కొన్ని ప్రయోజనాలు పొందుతోందన్నది కూడా నిజమే. దీనికి కాంగ్రెస్ అనుసరిస్తున్న మెతక హిందుత్వ వైఖరి కూడా ఒక కారణం. గుర్తుంచుకోండి. ఆర్‌ఎస్‌ఎస్ శారీరక శిక్షణా శిబిరాలను నిర్వహించుకోవడానికి తానే రక్షణ కల్పించానని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కె. సుధాకరన్ బహిరంగంగా ప్రకటించారు.

ప్రశ్న : చైనా, రష్యాల నుంచి వామపక్ష భావజాలం అరువు తెచ్చుకున్నదనే అమిత్ షా వ్యాఖ్యలను ఎలా చూడాలి

జవాబు : నాగరికత, మానవ సమాజ పరిణామాలను సమగ్రంగా అధ్యయనం చేయనేవారే వామపక్ష భావజాలం భారత్‌కు సరిపడదని అంటారు. కానీ, మార్క్స్ చెప్పిన 'సమాన సమాజం'కు ముందే కేరళ ఓనం పండుగ లేదా అయ్య వైకుంఠ స్వామి వంటి పండుగలు జరిగాయి. ఇవి సమానత్వ, సామరస్య సమాజాల చరిత్ర చూపిస్తుంది.కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ 'ది లీగ్ ఆఫ్ ది జస్ట్'లో చేరడానికి కొన్ని సంవత్సరాలే ముందే ఇది జరిగింది. ఆ తర్వాత అది కమ్యూనిస్ట్ లీగ్‌లో విలీనమైంది. అయితే, ముస్సోలినీతో సహా యూరోపియన్ ఫాసిస్టులతో బిఎస్ మూంజే జరిపిన సమావేశాల నుండి ప్రేరణ పొందిన సైనికవాద నిర్మాణంతో ఆర్‌ఎస్‌ఎస్ రూపుదిద్దుకుంది. కాబట్టి, ఆర్‌ఎస్‌ఎస్ యొక్క నయా-ఫాసిజం యూరోపియన్ ఫాసిస్టులచే ప్రభావితమై, రూపుదిద్దుకుంది.

ప్రశ్న : పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులపై

జవాబు : పశ్చిమ బెంగాల్‌లో మా సహచరులు సామాన్య ప్రజల మధ్య పనిచేస్తున్నారు. శ్రామికులు, విద్యార్థుల నుంచి మాకు చాలా మంచి స్పందన లభిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో మేము కోల్పోయిన ప్రభావాన్ని తప్పకుండా తిరిగి పొందుతాము. పశ్చిమ బెంగాల్‌లో మా ఉజ్వల భవిష్యత్తుపై మాకు పూర్తి విశ్వాసం ఉంది.

## చిత్రపురి కాలనీలో హనుమాన్ శోభయాత్ర విజయవంతం





రాజేంద్ర నగర్,ఏప్రిల్ 3(నేటి శుభోదయ):చిత్రపురి కాలనీలో హనుమాన్ శోభయాత్ర వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర వినాయక ఆలయంలోద ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఎచ్ ఐజి నుంచి ప్రారంభించిన యాత్ర ఎంఐజి నుంచి డూప్లిక్స్ మీదగా ఎల్ ఐజీ రామాలయం వరకు శోభయాత్రలో భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిత్రపురి మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్,మాజీ సెక్రెటరీ.దొరై,మాజీ కౌన్సిలర్. వల్లభనేని హైమాంజలి,మాజీ కమిటీ మెంబర్స్ రఘు,లలిత,రమేష్,అలహరి,వేణు తదితరులు పాల్గొన్నారు.



## కోరుకొండ వడ్డీల పేట శ్రీరామాలయం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం కోరుకొండలోని వడ్డీల పేటలోని నూతన రామాలయం, విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాలు గత మూడు రోజులు నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని, శుక్రవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆలయం వరకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ ర్యాలీగా తరలించారు. మహిళలు హారతులు పట్టారు. కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించి, సీతారాముల వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అందరు కలిసికట్టుగా ఉండి, ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కొంతమంది విదేశీయులు, స్వార్థపరులు అన్నదమ్ముల కలిసి ఉంటున్న, మన మధ్య చిచ్చుపెట్టి మన దేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు మనమందరం సమీష్టంగా ఎదుర్కోవాలన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,40,000 రూపాయలు విరాళం ప్రకటించారు. తీన్మార్ డప్పు బృందానికి 15 మందికి 500 రూపాయలు చొప్పున 7,500 రూపాయలు అందించారు. అలాగే గతంలో ఆలయంలో సీతారాములు, లక్ష్మణ్, హనుమాన్ విగ్రహాలకు 1,60,000 రూపాయలు, ఆలయానికి రంగులు వేయించడానికి 2 లక్షలు రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, రాయపాటి సత్యనారాయణ, ఆనం చెల్లరావు, పచ్చారి నరసింహరావు, చింతల కన్నారావు, బత్తిన వీరాంజనేయులు, పలకంశెట్టి శ్రీను, మండే గౌతమ్, నండూరి దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## 'స్నేహం కోసం ప్రాణం పెట్టే నైజం గణేష్ కే సొంతం..'

రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); వేలమంది స్నేహితులను సంపాదించుకోవడమే కాకుండా స్నేహం కోసం ప్రాణం పెట్టే మనస్తత్వం కలిగిన వ్యక్తి జక్కంపూడి గణేష్ అని వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొ న్నారు.ఈనెల నాలుగో తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి యువ జన విభాగం మాజీ రీజినల్ కోఆర్డినేటర్, యువనేత జక్కంపూడి గణేష్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా శుక్రవారం రాజమహేంద్రవరం దేవి చౌక్ ఏరియాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాజా ప్రారంభించారు. నగరానికి చెందిన అంబు లూరి నాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున యువకులు పాల్గొని రక్తదానం చేశారు. డాక్టర్ వైయస్సార్, జక్కం పూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ బ్లడ్ బ్యాంక్ ప్రతి నిధులు యువకుల నుంచి రక్త సేకరణ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజా మాట్లాడుతూ గణేష్ పుట్టినరోజు వేడుకను పది మందికి ఉపయోగపడే విధంగా స్నేహితులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు.రక్తం తయారు చేసే వస్తువు కాదని ఆపదలో ఉన్న వ్య క్తుల ప్రాణాలు కాపాడే ఆప ద్బాంధవుని లాంటిదని పే ర్కొన్నారు. గణేష్ పుట్టినరోజు సంద ర్భంగా నగరంలో చేపట్టే వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా నగరంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.రాజకీయంగా ఏ పదవులు లేనప్పటికీ వేల మంది స్నే హితులను సంపాదించు కోవడం ,తనను నమ్ము కున్న వారి కోసం ఎంతకైనా తెగించి పని చేయడం గణేష్ తత్వం అన్నారు.

## బీసీల హక్కులకై చారిత్రక ఘట్టం

**-బీసీ సింహగర్జన" డిమాండ్లపై ప్రభుత్వ నిశ్శబ్దం కార్యాచరణకు దిగిన బీసీవై పార్టీ**

**-మాట తప్పిన ప్రభుత్వం, మడమ తిప్పని రామచంద్ర యాదవ్**

**-పూలే-మండల్ భవన్ వేదికగా చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్షకు ఏర్పాట్లు**

**-ప్రభుత్వానికి మార్చి 31 డెడ్‌లైన్ ముగింపు ఇక ప్రత్యక్ష పోరాటమేనన్న బీసీవై పార్టీ**

మంగళగిరి, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీల న్యాయమైన హక్కుల సాధనకై భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్, ముందుగా ప్రకటించిన విధంగా ఏప్రిల్ 11వ తేదీ నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు. "బీసీ సింహగర్జన" సభలో ప్రభుత్వం ముందు ఉంచిన ఐదు కీలక డిమాండ్లపై ఇచ్చిన గడువు ముగిసినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం "పూలే-మండల్ భవన్" వేదికగా "బీసీ ధర్మ దీక్ష" పేరుతో ఈ ఆమరణ నిరాహార దీక్ష జరగనుంది. దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయానికి వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రామచంద్ర యాదవ్ ఈ కఠోర దీక్షకు పూనుకున్నారని పార్టీ పేర్కొంది.బీసీ రక్షణ చట్టం బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" వెంటనే అమలు చేయాలిఅమరావతిలో భూమి రాజధాని అమరావతిలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, ఇతర అవసరాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలన్నారు. సమగ్ర కులగణన రాష్ట్రంలో శాస్త్రీయ ప్రాతిపదికన సమగ్ర కులగణన చేపట్టి, బీసీల కచ్చితమైన జనాభా లెక్కలను తేల్చాలని, 44శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ కార్పొరేషన్లకు నిధులు నిర్వీర్యం చేయబడిన బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని, ప్రభుత్వం బీసీల సహనాన్ని పరీక్షించవద్దని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీసీవై పార్టీ హితవు పలికింది. ఈ ధర్మ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు సంఘీభావం తెలిపి, విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

నేటి శుభోదయ ) గోకవరం:సకల మానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు తన ప్రాణాన్ని బలిగా అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటామనిబేతస్థ ప్రార్థన మందిరం రెవ.పాస్టర్ జి.మనోహర్ అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మనోహర్ మాట్లాడుతూ సమస్త మానవాళి రక్షణ కోసం తన ప్రాణాలను సిలువలో అర్పించిన మహనీయుడు యేసు క్రీస్తు అని కొనియాడారు. అనంతరం చర్చ్ లో ప్రార్థనలు నిర్వహించారు. చర్చి పాస్టర్ రెవ.జి.మనోహర్, ఆత్మీయ తల్లి జి. సుశీల అమ్మ,జి.జోయ్ సి,టి.విమలకుమారి,టి.థామస్, బి. ఎజ్రా,టి.ప్రకాష్,లు క్రీస్తు సందేశాన్ని, గుడ్ ఫ్రైడే విశిష్టతను భక్తులకు బోధించారు. ఈ కార్యక్రమంలో రంపఎర్రంపాలెం, పెంటపల్లి, గోకవరం సంఘాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీస్తుని కన్నీటితో స్మరించుకున్నారు.

## గన్నవరంలో సి-డాక్ (సి-డాక్ ) కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముమ్మర ప్రయత్నాలు

**-విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి డాక్ ప్రతినిధులతో 3 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించిన యార్లగడ్డ**

**-త్వరలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో చర్చించి సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తానన్న ఎమ్మెల్యే**



విజయవాడ, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత మూడు నెలలుగా ఆయన నిరంతర కృషి చేస్తూ, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేయాలనే దిశగా చర్యలను ముమ్మరం చేశారు. మూడు నెలల క్రితం సి-డాక్ బృందాన్ని స్వయంగా కలిసి గన్నవరానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో ప్రాథమిక చర్చలు జరిపారు. ఇప్పటికే 12 రాష్ట్రాల్లో ఉన్న సి డాక్ , ఆంధ్రప్రదేశ్ లో తన 13 వ కేంద్రాన్ని గన్నవరం లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్ల నిధులను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు గన్నవరానికి వచ్చిన ప్రతినిధి బృందం, స్థానికంగా అందుబాటులో ఉన్న స్థలాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించి, సి-డాక్ కేంద్రం ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి-డాక్ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టు రూపకల్పనపై లోతైన చర్చలు జరిగాయి. గన్నవరంలో హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ ఐ ), సైబర్ సెక్యూరిటీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశోధనలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా ఐటీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో అత్యున్నత స్థాయి అవకాశాలు కల్పించడంతో పాటు, స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏఐ, విఎల్ఎస్ఐ వంటి విభాగాల్లో శిక్షణ అందించాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా గన్నవరాన్ని అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే వెంకట్రావు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మరోసారి చర్చించి, సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.